


# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY






PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర రెడ్డి శనివారం11 డిసెంబరు 2021 సంపుటి : 03 సంచిక : 109 పేజీలు : 4 వెల : రూ 3-00


## అజేయ యోధుడికి అల్విదా.. బిపిన్ రావత్ అంత్యక్రియలు పూర్తి



న్యూఢిల్లీ: దేశభక్తి.. దేశసేవ.. ఆయన ఆలోచన. సైన్యం ఆధునీకరణ ఆయన ఆశయం. కర్తవ నిర్వహణలోనే ఆయన చివరకు కన్నుమూసిన సీడీఎస్ చీఫ్ బిపిన్ రావత్‌కు అశ్రు నాయనాల మధ్య ఇవాళ అంతిమ వీడ్కోలు పలికారు. భారత ఆర్మీని ప్రొఫెషన్ ఆర్మీగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నించిన రావత్‌కు విషన్నవదనాలతో గుడ్‌బై పలికారు. రణనీతిలో తన అనన్యసామాన్య కౌశలాన్ని ప్రదర్శించిన బిపిన్ ఎప్పటికీ గుర్తుండిపోతారు. కేవలం సైన్యాధికారి రూపంలో మాత్రమే కాదు.. వ్యక్తి రూపంలో ఆయన అందర్నీ ఆకట్టుకున్నారు. దేశభక్తి, పరాక్రమం, వీరత్వం, సాహస గుణాలతో అందర్నీ మెప్పించారు. అజేయ యోధుడిగా అమరుడయ్యారు. దేశానికి ప్రేరకుడిగా నిలిచిన జనరల్ రావత్‌కు ఇవాళ ఢిల్లీలోని బారర్ స్క్వేర్‌లో ఘనంగా సైనిక రీతిలో అంతిమ సంస్కారాలు నిర్వహించారు.

గన్ సెల్యూట్..

సైనిక లాంఛనాలతో అంతిమ సంస్కారాలు చేపట్టారు. ఈ నేపథ్యంలో 17 గన్ సెల్యూట్ చేశారు. అంతకముందు ఆయన ఆత్మకుశాంతి చేకూర్చాలని విదేశీ అంబాసిడర్లు, ఆర్మీ నాయకులు ప్రార్థించారు. పుష్ప గుచ్ఛాలు అర్పించారు. శ్రీలంక, భూటాన్, నేపాల్, బంగ్లాదేశ్ ఆర్మీ చీఫ్‌లు హాజరయ్యారు. 800 మంది త్రివిధ దళాల సైనికులు అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

దహన సంస్కారాలు నిర్వహించిన కుమార్తెలు..

రావత్ దంపతుల దహన సంస్కారాలకు భారీ సంఖ్యలో విదేశీ అతిథులు హాజరయ్యారు. హిందూ వైదిక ధర్మం ప్రకారం అంతిమ సంస్కారాలు నిర్వహించారు. రావత్ ఇద్దరు కుమార్తెలు కృతిక, తరణిలు ఆ పూజల్లో పాల్గొన్నారు. బిపిన్ రావత్, మధులికా రావత్ దంపతుల పార్థీవదేహాలను ఒకే చితిపై పెట్టారు. సాంప్రదాయం ప్రకారం రావత్ కుమార్తెలు దహన ధర్మాలు చేప్టటారు. ఇద్దరు కుమార్తెలు రావత్ దంపతుల చితికి నిప్పు అంటించారు. బుధవారం జరిగిన ఆర్మీ హెలికాప్టర్ ప్రమాదంలో బిపిన్ రావత్ దంపతులు మృతి చెందిన విషయం తెలిసిందే.

## ఉభయసభల్లో అనుసరించాల్సిన వ్యూహంపై మంత్రులతో చర్చించిన మోదీ



న్యూఢిల్లీ: పార్లమెంటు శీతాకాల సమావేశాలు కొనసాగుతున్నందున ఉభయసభల్లో అనుసరించాల్సిన వ్యూహంపై సీనియర్ మంత్రులతో ప్రధాని మోదీ శుక్రవారం సమావేశం జరిపారు. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, క్రీడా శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్, వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ మంత్రి పీయూష్ గోయల్ తదితరులు హాజరయ్యారు. సీడీఎస్ రావత్‌కు నివాళులర్పించిన పొరుగు దేశాల టాప్ కమాండర్లు

రాజ్యసభ నుంచి 12 మంది ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయడం ఉభయసభలను కుదిపేస్తోంది. ఎంపీల సస్పెన్షన్ రద్దు చేయాలంటూ విపక్షాలు సాగిస్తున్న ఆందోళనతో ఉభయసభలూ వాయిదా పడుతూ వస్తున్నాయి. గత ఆగస్టులో వర్షాకాల సమావేశాల్లో అనుచితంగా ప్రవర్తించారంటూ ఎంపీలపై సస్పెన్షన్ వేటు పడింది. సస్పెండైన ఎంపీల్లో కాంగ్రెస్‌కు చెందిన ఆరుగులు, తృణమూల్ కాంగ్రెస్, శివసేన నుంచి చెరో ఇద్దరు, సీపీఐ, సీపీఎం నుంచి ఒక్కొక్కరు ఉన్నారు. శీతాకాల సమావేశాలు ప్రారంభమైన రోజు నుంచే ఎంపీలు తమ సస్పెన్షన్‌కు నిరసగా పార్లమెంటు ఆవరణలోని గాంధీ విగ్రహం ముందు ఆందోళన సాగిస్తున్నారు. దీనికి విపక్ష ఎంపీలు మద్దతుగా నిలుస్తున్నారు. విమాన ప్రమాదంలో సీడీఎస్ బిపిన్ రావత్, మరో 12 మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనకు సంతాప సూచకంగా సస్పెండ్ ఎమ్మెల్యేలు బైఠాయింపు ధర్నాను గురువారంనాడు నిర్వహించలేదు. రావత్, ఇతరుల మృతికి సంతాప సూచకంగా ఉభయసభల్లోనూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు

## 'విశాఖ రైల్వే జోన్ కార్యకలాపాలు వెంటనే ప్రారంభిస్తాం'

### వైఎస్సార్‌సీపీ నాయకులకు రైల్వే మంత్రి హామీ



న్యూఢిల్లీ: విశాఖపట్నం కేంద్రంగా ఏర్పాటైన దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రధాన కార్యాలయం కార్యకలాపాలను వెంటనే ప్రారంభిస్తామని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ హామీ ఇచ్చారు. వైఎస్సార్సీపీ పార్లమెంటరీ పార్టీ నాయకులు విజయసాయి రెడ్డి, పార్టీ లోక్‌సభాపక్ష నాయకులు పీవీ మిథున్ రెడ్డి శుక్రవారం పార్లమెంట్‌లోని మంత్రి కార్యాలయంలో ఆయనతో భేటీ అయ్యారు. విశాఖపట్నం కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటు చేస్తున్నట్లు రైల్వే మంత్రి ప్రకటించి ఏళ్లు గడుస్తున్నా కార్యకలాపాలను ప్రారంభించడంలో జరుగుతున్న అసాధారణ జాప్యాన్ని వారు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన రైల్వే మంత్రి వెంటనే విశాఖ రైల్వే జోన్ కార్యకలాపాలు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో పొందుపరచిన హామీలను కేంద్ర ప్రభుత్వం సంపూర్ణంగా అమలు చేసేలా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో కృషిని కొనసాగిస్తుందని విజయసాయి రెడ్డి, మిథున్ రెడ్డి పేర్కొన్నారు.

## సాయితేజ కుటుంబాన్ని ఆదుకోవాలి

### చంద్రబాబునాయుడు



అమరావతి భరతమాతకు సేవ చేయాలని 20 ఏళ్ల వయసులోనే ఆర్మీలో చేరి, 29 ఏళ్లకే అమరుడైన లాన్స్ నాయక్ సాయితేజకు తెలుగుదేశం పార్టీ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తోందని ఆ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు.. చిత్తూరు జిల్లా కురబలకోట మండలం ఎగువరేగడలో పుట్టి పెరిగి సాధారణ సైనికుడిగా ఎంపికై కేవలం తొమ్మిదేళ్ల సర్వీసులో ఏకంగా త్రివిధ దళాదిపతి వ్యక్తిగత భద్రతా సిబ్బందిలో చేరే స్థాయికి చేరడం వెనుక అతని కృషి, పట్టుదల, కష్టం నేటి యువతకు ఆదర్శం. గిరిజన కుటుంబంలో జన్మించి అంచెలంచెలుగా ఎదిగారు. హెలికాప్టర్ ప్రమాదంలో వీరమరణం పొందిన సాయితేజ కుటుంబానికి కోటి రూపాయలు పరిహారం అందజేయడంతోపాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి. రాష్ట్ర ప్రభుత్వం సాయితేజ కుటుంబాన్ని తక్షణమే అన్నివిధాలా ఆదుకోవాలని అయన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్ శర్మకు రాసిన ఒక లేఖలో కోరారు.

## విశాఖ రైల్వే జోన్‌ను ప్రారంభిస్తాం: రైల్వే మంత్రి

న్యూఢిల్లీ: విశాఖపట్నం కేంద్రంగా ఏర్పాటైన దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రధాన కార్యాలయం కార్యకలాపాలను వెంటనే ప్రారంభిస్తామని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ హామీ ఇచ్చారు. వైఎస్సార్సీపీ పార్లమెంటరీ పార్టీ నాయకులు విజయసాయి రెడ్డి, పార్టీ లోక్‌సభాపక్ష నాయకులు మిథున్ రెడ్డి శుక్రవారం పార్లమెంట్‌లోని మంత్రి కార్యాలయంలో ఆయనతో భేటీ అయ్యారు. విశాఖపట్నం కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటు చేస్తున్నట్లు రైల్వే మంత్రి ప్రకటించి ఏళ్ళు గడుస్తున్నా కార్యకలాపాలను ప్రారంభించడంలో జరుగుతున్న అసాధారణ జాప్యాన్ని వారు వైష్ణవ్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన రైల్వే మంత్రి వెంటనే విశాఖ రైల్వే జోన్ కార్యకలాపాలు ప్రారంభిస్తామని తెలిపారు.




## పార్లమెంటులో బీసీ బిల్లు ప్రవేశపెట్టాలి

### జంతర్‌మంతర్‌లో ఆర్.కృష్ణయ్య నేతృత్వంలో నిరసన

న్యూఢిల్లీ: ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లోనే 'బీసీ బిల్లు' పెట్టి బీసీలకు చట్ట సభల్లో 50% రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద గురువారం నిరసన ప్రదర్శన చేపట్టారు. బీసీలకు గొర్రెలు?బర్రెలు కాదు, రాజ్యాధికారం కావాలంటూ నినాదాలు చేశారు. నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ దాసు సురేశ్, గుజ్జ కృష్ణ, లాకా వెంగళ్ రావు, లాల్ కృష్ణ, గుజ్జ సత్యం తదితరులు ప్రసంగించారు. ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ.. బీసీ బిల్లు పెట్టేందుకు వైఎస్సార్‌సీపీ, టీఆర్ఎస్, టీడీపీ, డీఎంకే, అన్నాడీఎంకే సహా 18 పార్టీలు మద్దతు ఇచ్చేందుకు అంగీకారం తెలిపాయన్నారు. బీజేపీ అంగీకరిస్తే ఒక్క రోజులోనే బిల్లు పాసవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశంలో వచ్చే జనాభా లెక్కల్లో కులగణన చేయాలనే డిమాండ్‌తో ఢిల్లీలోని ఏపీభవన్‌లో బీసీ సంఘాల నేత ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో ఆలిండియా ఓబీసీ సెమినార్ నిర్వహించారు. కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ పార్టీ నేత విజయసాయిరెడ్డి, ఎంపీలు పిల్లి సుభాష్ చంద్రబోస్, తలారి రంగయ్య, డా.సంజీవ్, రెడ్డెప్ప, అనురాధ, అయోధ్య రామిరెడ్డి, వంగా గీత హాజరయ్యారు. విజయసాయిరెడ్డి మాట్లాడుతూ..సామాజిక న్యాయ చరిత్రలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సువర్ణాధ్యాయమన్నారు. బీసీల కోసం అనేక పథకాలు రూపొందించారని, సంక్షేమంతో పాటు అభివృద్ధికి ఏపీ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఎస్సీ?ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పిస్తున్న తరహాలోనే చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీల్లో 10 సీట్లు బీసీలకు ఇచ్చి పూర్తి ప్రాధాన్యత కల్పించారని వివరించారు.

## లక్ష్మీనారాయణకు ఏపీ సీఐడీ నోటీసులు




హైదరాబాద్: రిటైర్డ్ ఐఏఎస్ డా.లక్ష్మీనారాయణకు ఏపీ సీఐడీ నోటీసులు జారీ చేసింది. ఈనెల 13న విచారణకు హాజరుకావాలని నోటీసులలో పేర్కొంది. రిటైర్డ్ ఐఏఎస్, డాక్టర్ లక్ష్మీనారాయణపై ఎఫ్ఐఆర్ నమోదు అయింది. స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో ఏ2గా లక్ష్మీనారాయణ పేరును చేర్చారు. మొత్తం 13 మంది పేర్లను ఎఫ్ఐఆర్‌లో ఏపీ సీఐడీ చేర్చింది. డిజైన్ టెక్, సిమెన్స్ కంపెనీ పేర్లను ఏ4, ఏ5గా సీఐడీ పేర్కొంది. రిటైర్డ్ ఐఏఎస్, డాక్టర్ లక్ష్మీనారాయణను ఏపీ సీఐడీ ప్రశ్నించిన సంగతి తెలిసిందే. 2017 జీవో ఎంఎస్-4 గురించి తనకు తెలియదని లక్ష్మీనారాయణ చెబుతున్నారు. తాను డైరెక్టర్‌గా ఉన్నప్పుడు 8 మంది ఎండీలు మారారని, కమిషనర్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ఉన్న సమయంలో రిటైర్డ్ అయ్యానని తెలిపారు. సిమెన్స్‌తో ఎలాంటి ఒప్పందం కుదిరిందని ఏపీ సీఐడీ ప్రశ్నించారు. సిమెన్స్ వివిధ ప్రాంతాల్లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రాలు ఏర్పాటు చేసిందని, సిమెన్స్ మేనేజ్‌మెంట్‌తో తనకు ఎలాంటి సంబంధం లేదని లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. సిమెన్స్‌తో రాష్ట్ర ప్రభుత్వానికి ఎంవోయూ ఉందని, కార్పొరేషన్ రోజువారీ కార్యక్రమాల్లో పాలు పంచుకోలేదని లక్ష్మీనారాయణ తెలిపారు.

## గిరిజనులకు పథకాలు దూరం చేసే అడ్డగోలు నింబధనలు తొలగించండి: నారా లోకేష్

అమరావతి : సీఎం జగన్‌కు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ లేఖ రాశారు. గిరిజనులకు పథకాలు దూరం చేసే అడ్డగోలు నింబధనలు తొలగించాలని లేఖలో పేర్కొ న్నారు. గిరిజనులకు నిలిపివేసిన పెన్షన్, రేషన్‌ను పునుద్ధరించాలని కోరారు. 10 ఎకరాల భూమి, వాహనం ఉంటే సంక్షేమ పథకాలు నిలిపివేస్తున్నారని లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం తెచ్చిన ఈ నిబంధనలు ఆదివాసీల పాలిట శాపం మారాయన్నారు. గిరిజన ప్రాంతాల్లో చాలా మంది ఏడాది ఆదాయం 25 వేలు కూడా ఉండదన్నారు. అలాంటి వారికి నిబంధనల పేరుతో పథకాలను దూరం చేస్తున్నారన్నారు.



## ఎవరినీ బలవంత పెట్టలేదు.. పూర్తిగా స్వచ్ఛందం: సజ్జల



అమరావతి: ఓటీఎస్‌పై ఎల్లోమీడియా దుష్ప్రచారం చేస్తోందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'ఓటీఎస్‌పై ఎల్లో మీడియా తప్పుడు కథనాలు ప్రచారం చేస్తోంది. కొన్ని మీడియా సంస్థలు ఓ పార్టీకి అనుకూలంగా పనిచేస్తున్నాయి. ఎలాంటి ఆధారలు లేకుండా కథనాలు ప్రచురిస్తున్నాయి. అబద్ధాలు, వితండవాదంతో కథనాలు ఇస్తున్నాయి. ఓటీఎస్‌పై ఎవరినీ బలవంత పెట్టలేదు. ఇది పూర్తిగా స్వచ్ఛంద పథకం. ప్రజలకు ఇష్టమైతేనే ఓటీఎన్‌ను వినియోగించుకోవచ్చు. లబ్ధిదారులపై రిజిస్ట్రేషన్ భారం పడకుండా చూశాం. ఉచిత రిజిస్ట్రేషన్‌తో ప్రభుత్వం మీద రూ. 6వేల కోట్లు భారం పడుతోంది. గత ప్రభుత్వ టిడ్కో ఇళ్ల పేరుతో స్కామ్ చేసింది. టీడీపీ హయాంలో పేదలకు ఇల్లు కూడా ఇవ్వని వ్యక్తి చంద్రబాబు. ఇప్పటి ప్రభుత్వం ప్రజలకు మేలు చేస్తున్నా తప్పు పడితే ఎలా..?' అంటూ సజ్జల రామకృష్ణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## అండగా నిలిస్తే అరెస్టులా?: నాదెండ్ల

అమరావతి: టీటీడీ కాంట్రాక్ట్ ఉద్యోగులు, కార్మికులకు అండగా నిలిస్తే అరెస్టులు చేస్తారా అని ప్రభుత్వంపై జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ మండిపడ్డారు. ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ పోరాడుతుంటే ప్రభుత్వం నుంచి స్పందన లేదన్నారు. కార్మికుల దీక్షలను భగ్నం చేసేలా పోలీసు యంత్రాంగాన్ని ఉపయోగిస్తున్నారని ఆరోపించారు. అర్థరాత్రి నుంచి కార్మికులను, మహిళలను అరెస్టులు చేస్తున్నారన్నారు. అండగా నిలిచిన జనసేన నాయకులను సైతం కట్టడి చేసేందుకు అదుపులోకి తీసుకొంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ చర్యలు అప్రజాస్వామికమన్నారు. తమ డిమాండ్ల కోసం ఆందోళనలు చేపట్టడం ప్రజాస్వామ్యంలో భాగమని



ఆయన తెలిపారు. ఇందుకు భిన్నంగా వ్యవహరించడాన్ని తాము ఖండిస్తున్నామన్నారు. సొసైటీలుగా ఏర్పడి కాంట్రాక్ట్ ఉద్యోగులు, కార్మికులు విధులు నిర్వర్తిస్తుంటే ఇప్పుడు వారిని రోడ్డు మీదకు తెచ్చారని ఆయన పేర్కొన్నారు. శ్రామిక చట్టాలకు భిన్నంగా వ్యవహరిస్తున్న టీటీడీ తక్షణమే తన నిర్ణయాలను పునరాలోచించుకోవాలన్నారు. కార్మికులకు, ఉద్యోగులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# సంపాదకీయం

శనివారం 11 డిసెంబరు 2021

## బూస్టర్ డోస్ తప్పదా

దేశంలో ఒమిక్రాన్ వేరియంట్ టెన్షన్ పెడుతోంది. అంతకంతకూ కేసులు పెరిగిపోతున్నాయి. కరోనా వైరస్ రెండేళ్ల నుంచి రోజుకో రూపంతో మానవాళిని భయపెడుతూనే ఉంది. కరోనా సెకండ్ వేవ్ లో డెల్టా వేరియంట్ సృష్టించిన విధ్వంసం నుంచి ప్రపంచం బయటపడుతున్నది అనుకున్న వేళ దక్షిణాఫ్రికాలో సరికొత్త వేరియంట్ వెలుగులోకి వచ్చింది. నవంబర్ 24 న వెలుగులోకి వచ్చిన కొత్త వేరియంట్ ఒమిక్రాన్ క్రమక్రమంగా ప్రపంచ దేశాలలో విస్తరిస్తోంది. ఇప్పటికే దక్షిణాఫ్రికా సహా ఇతర దేశాల శాస్త్రవేత్తలు ఒమిక్రాన్ వ్యాప్తి, వ్యాధి తీవ్రత, లక్షణాలు, వ్యాక్సిన్ పనిచేసే తీరూపాయి పరిశోధనలు వేగవంతం చేశారు. అయితే తాజాగా ఒమిక్రాన్ పై జపాన్ కు చెందిన శాస్త్రవేతలు కొన్ని ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు. ఒమిక్రాన్ ప్రారంభ దశలోనే డెల్టా వేరియంట్ కంటే 4.2 రెట్లు ఎక్కువ వేగంతో వ్యాపిస్తున్నట్లు జపాన్ శాస్త్రవేత్తలు వెల్లడించారు. క్యోటో విశ్వవిద్యాలయంలోని ఆ ఆరోగ్య, పర్యావరణ శాస్త్రాల ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న హిరోషి నిషియురా.. దక్షిణాఫ్రికాలోని గౌటెంగ్ ప్రావిన్స్‌లోని నవంబర్ 26 వరకు అందుబాటులో ఉన్న జన్యు డేటాను విశ్లేషించారు. ఈ మేరకు ఒమిక్రాన్ వ్యాప్తిపై సంచలన విషయాలను వెల్లడించారు. అయితే బూస్టర్ డోస్ ఒమిక్రాన్ నుంచి రక్షణ కల్పిస్తుందని అంటున్నారు నిపుణులు. న్యూ వేరియంట్‌ను ఎదుర్కోవాలంటే వ్యాక్సినేషన్‌ను వేగవంతం చేయాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ పిలుపునిచ్చింది. ప్రపంచవ్యాప్తంగా ఒమిక్రాన్ వేరియంట్ దడ పుట్టిస్తోంది. జెట్ స్పీడ్‌తో విస్తరిస్తూ ప్రపంచదేశాలపై పంజా విసురుతోంది. వరల్డ్ వైడ్‌గా 2వేలమందికి పైగా ఒమిక్రాన్ బారిన పడ్డారు. ఇక మనదేశంలో ఇప్పటివరకు 24 కేసులు నమోదయ్యాయి. ఐతే తాజాగా మహారాష్ట్రలో ఒమిక్రాన్‌ను జయించాడు ఓ యువకుడు. రిపోర్టుల్లో నెగెటివ్ రావడంతో ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేసిన వైద్యులు..వారం పాటు హోమ్ క్వారంటైన్‌లో ఉండాలని సూచించారు. అయితే, న్యూ వేరియంట్ విజృంభణతో మరింత అప్రమత్తమైన కేంద్రం.. ఒమిక్రాన్ బాధితులకు కొవిడ్ ఆస్పత్రుల్లోనే ట్రీట్‌మెంట్ అందించాలని స్పష్టం చేసింది. ఒమిక్రాన్ బారిన పడిన వారిని ఐసోలేషన్‌లో ఉంచాలని..వారి నుంచి వైరస్ ఇతరులకు వ్యాపించకుండా కట్టుదిట్టమైన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపింది. ఈ న్యూ స్ట్రెయిన్‌ను నియంత్రించాలంటే వ్యాక్సిన్‌తో పాటు కొవిడ్ రూల్స్ పాటించాలని తేల్చి చెప్పింది. ఇక, కరోనా వేరియంట్లపై సమర్థవంతంగా పనిచేస్తున్న ఫైజర్ టీకా.. ఒమిక్రాన్ నుంచి మాత్రం పాక్షికంగానే రక్షణ కల్పిస్తోందని తెలిపింది సౌతాఫ్రికా హెల్త్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్. అయితే, బూస్టర్ డోసు తీసుకోవడం ద్వారా ఒమిక్రాన్ నుంచి రక్షణ లభిస్తుందని అభిప్రాయపడింది. కొవిడ్ బారినపడి, రెండు డోసుల టీకా తీసుకున్నవారికి కూడా మహమ్మారి నుంచి రక్షణ లభిస్తుందని వెల్లడించింది. ఇక అటు ఫైజర్ సంస్థ కూడా.. తమ టీకా తొలి రెండు డోసులు ఒమిక్రాన్‌పై అంతగా ప్రభావం చూపకపోయినా, బూస్టర్ డోసు యాంటీబాడీలను 25 రెట్లు పెంచుతుందని తెలిపింది. మరోవైపు ఒమిక్రాన్ వేరియంట్‌ను నియంత్రించేందుకు వీలైనంత త్వరగా టీకాలు వేయాలని ప్రపంచ దేశాలకు పిలుపునిచ్చింది డబ్ల్యూహెచ్వో. వేరియంట్‌లో జరుగుతున్న ఉత్పరివర్తనాలు ఆందోళనకరంగా ఉన్నాయని..పేద దేశాలకు మరిన్ని వ్యాక్సిన్‌లను అందుబాటులో ఉంచాలని ప్రపంచ దేశాలకు పిలుపునిచ్చింది. ఇక ఒమిక్రాన్ వేరియంట్‌లో ఉన్న మొత్తం 37 ఉత్పరివర్తనాలను సమర్థవంతంగా అణచివేసేలా.. సొట్రోవిమాబ్ అనే డ్రగ్‌ను అభివృద్ధి చేసింది బ్రిటన్?కు చెందిన సంస్థ. ప్రయోగశాలలో ఒమిక్రాన్‌ను పోలిన వైరస్‌పై ఈ మందును ప్రయోగించగా..సత్ఫలితాలు నమోదైనట్లు ప్రకటించింది

# దూకుడు పెంచిన వైసీపీ



తిరుపతి, డిసెంబర్ 10, (న్యూస్ పల్స్)మొన్న పంచాయతీలు.. నిన్న పరిషత్‌లు.. తర్వాత మున్సిపాలిటీలు.. ఇప్పుడు కుప్పంలో బాబు పీఠం కదల్చడమే టార్గెట్‌గా పెట్టుకున్నారట అధికారపార్టీ నేతలు. ఫార్టీ ఇయర్స్ సీనియర్‌ను ఢీకొట్టడానికి ఓ యువనేతను బరిలో దించుతారనే టాక్ చిత్తూరు జిల్లా వైసీపీలో ఓ రేంజ్‌లో ఉంది. ఇంతకీ వైసీపీ వ్యూహం ఏంటి? ఎవరిని పోటీకి పెట్టబోతోంది?కుప్పం నియోజకవర్గం మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. అన్ని ఎన్నికలు ముగిసినా కుప్పం ఇంకా వార్తల్లోనే ఉంటోంది. ఈసారి అధికారపార్టీ వైసీపీ కేంద్రంగా కీలమైన డెవలప్‌మెంట్ జిల్లా రాజకీయాల్లో చర్చకు కారణమైంది. పంచాయతీ ఎన్నికల నుంచి మున్సిపల్ ఎన్నికల వరకు టీడీపీ కంచుకోటలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి డైరెక్షన్‌లో వైసీపీ జెండా ఎగరేశారు. అక్కడితో సరిపెట్టుకోకుండా మరింత దూకుడుగా వెళ్లాలని డిసైడ్ అయ్యారని టాక్.కుప్పం మున్సిపల్ ఎన్నికల్లో 25 వార్డుల్లో 19చోట్ల గెలిచి సత్తాచాటి.. వచ్చే సార్వత్రిక ఎన్నికలే మా టార్గెట్ అని మాటల తూటాలు పేల్చారు మంత్రి పెద్దిరెడ్డి. 2024లో కుప్పం తమదేనని ప్రకటించారు. పాపం చంద్రబాబు అని సెటైర్లు వేశారు మంత్రి. అధికారంలో ఉండటంతో వైసీపీ కుప్పం లోకల్ ఎన్నికల్లో గెలిచిందని చంద్రబాబు అండ్ కో భావించినా.. వైసీపీ నేతలు మాత్రం పక్కా ప్లాన్ అమలు చేస్తున్నారట. వచ్చే ఎన్నికల్లో కుప్పం బరిలో నిలిచే అభ్యర్థి వేటను పంచాయతీ ఎన్నికల తర్వాత మొదలుపెట్టినా.. మున్సిపల్ ఫలితాల తర్వాత క్లారిటీకి వచ్చారట.గత ఎన్నికల్లో వైసీపీ నుంచి పోటీ చేసిన చంద్రమౌళి అనారోగ్యంతో చనిపోవడంతో ఆ స్థానాన్ని ఆయన కుమారుడు భరత్‌కు అప్పగించారు. ఇప్పుడు భరత్‌కు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించి.. కుప్పం కొత్త సారథి కోసం సీరియస్‌గా దృష్టి పెట్టారట. ఆ కొత్త సారథి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబం నుంచే ఉంటారనే చర్చ పార్టీ వర్గాల్లో సంచలనంగా మారింది. ఇప్పటికే చంద్రబాబు, మంత్రి పెద్దిరెడ్డి మధ్య రాజకీయ సెగలు రేగుతున్నాయి. అలాంటిది ఏకంగా పెద్దిరెడ్డి కుటుంబం నుంచే చంద్రబాబుపై ఒకరు పోటీకి దిగుతారని ప్రచారం జరుగుతుండటంతో ఆసక్తి రేకెత్తిస్తోంది. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తమ్ముడు కుమారుడైన సుధీర్‌రెడ్డి బరిలో ఉంటారని తెలుస్తోంది. సుధీర్‌రెడ్డి ప్రస్తుతం పుంగనూరు సదుం, సోమల మండలాల ఇంఛార్జ్‌గా ఉన్నారు.మంత్రి పెద్దిరెడ్డి కుటుంబం నుంచి ఇప్పటికే ఆయన కుమారుడు మిథున్‌రెడ్డి ఎంపీగా కొనసాగుతున్నారు. అలాగే పెద్దిరెడ్డి సోదరుడు ద్వారకానాథ్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నారు. వీరందరి శిక్షణలో సుధీర్‌రెడ్డి కుప్పంలో రాటుదేలుతారని అనుకుంటోంది పార్టీ కేడర్. త్వరలోనే సుధీర్‌రెడ్డిని కుప్పం వైసీపీ ఇంఛార్జ్‌గా ప్రకటించి స్పెషల్ ఆపరేషన్ స్టార్ట్ చేస్తారని తెలుస్తోంది. అయితే ఎమ్మెల్సీగా ఉన్న భరత్ అసెంబ్లీ ఎన్నికల నాటికి తన పదవికి రాజీనామా చేసి బరిలో దిగుతారనే వాదన కూడా ఉంది. ఒకవేళ అధిష్ఠానం భరత్‌వైపు మొగ్గు చూపితే.. సుధీర్‌రెడ్డి పరిస్థితి ఏంటనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. వైసీపీ వర్గాలు దీనికీ సోషల్ మీడియాలో సమాధానాలు చెప్పేస్తున్నాయి. పీలేరు లేదా పలమనేరు నుంచి సుధీర్‌రెడ్డి బరిలో దిగొచ్చనే చర్చను తీసుకొస్తున్నారు. కుప్పంలో వైసీపీ ఆపరేషన్‌పై సంక్రాంతి నాటికి క్లారిటీ వస్తుందనే లెక్కల్లో ఉన్నాయి పార్టీ వర్గాలు. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# కర్నూలు తమ్ముళ్ల సొంత దుకాణాలు

కర్నూలు, డిసెంబర్ 10, (న్యూస్ పల్స్)కర్నూలు జిల్లా టీడీపీలో ఎవరి దుకాణం వాళ్లదేనా? ఎమ్మిగనూరు.. ఆలూరులో సొంత పార్టీలోనే రచ్చ మొదలైందా? ఇప్పటికే ఇంఛార్జులు ఉన్న నియోజకవర్గాల్లో పక్క నేతలు వచ్చి చేరడం ఆసక్తిగా మారింది. కోట్ల వర్గం ఓ మాజీకి ఝలక్ ఇస్తే ఇంకో మాజీ.. కోట్ల కుటుంబానికే షాక్ ఇచ్చేలా ఆఫీస్ తెరిచారట.కర్నూలు జిల్లాలోని ఎమ్మిగనూరు, ఆలూరు నియోజకవర్గాల్లో టీడీపీ వర్గపోరు ఆసక్తికర మలుపులు తిరుగుతోంది. ఎమ్మిగనూరులో కేంద్ర మాజీ మంత్రి కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి సొంతంగా టీడీపీ ఆఫీస్ ప్రారంభించారు. వాస్తవానికి ఎమ్మిగనూరులో టీడీపీ ఇంచార్జ్‌గా మాజీ ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్‌రెడ్డి ఉన్నారు. అక్కడ టీడీపీ ఆఫీస్ ఉండగానే కోట్ల మరో ఆఫీస్ తెరవడం వర్గపోరుకు ఆజ్యం పోస్తోంది. పైగా కోట్ల ఆఫీస్ ఓపెనింగ్‌కు వెళ్లొద్దని జయనాగేశ్వర్‌రెడ్డి పార్టీ శ్రేణులకు చెప్పారట. ఇంచార్జే ఫోన్‌లో చెప్పడంతో జయనాగేశ్వర్‌రెడ్డి కొంతమంది అనుచరులు కోట్ల ఆఫీస్ ఓపెనింగ్‌కు దూరంగా ఉన్నారట. మాజీ ఎమ్మెల్యేతో విభేదించే ఇంకొంతమంది కోట్ల ఆఫీస్ ప్రారంభోత్సవానికి వెళ్లారట.ఎమ్మిగనూరులో ఇప్పటికే టీడీపీ ఆఫీస్ ఉండగా మరో పార్టీ ఆఫీస్ ఎందుకని జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి కూడా కోట్లకు ఫోన్ చేశారట. గతంలో కూడా తనకు ఎమ్మిగనూరులో ఆఫీస్ ఉందని.. తానెవరికి పోటీ కాదని కోట్ల చెప్పారట. ఇంచార్జ్ జయనాగేశ్వర్‌రెడ్డిని సైతం ఆఫీస్ ఓపెనింగ్‌కు ఎన్నిసార్లు ఆహ్వానించినా రాలేదని క్లారిటీ ఇచ్చారట. కోట్ల .. జయనాగేశ్వర్ రెడ్డిల మధ్య స్నేహము.. వైరము రెండూ లేవు. కాకపోతే తాజా ఎపిసోడ్ ఇద్దరి మధ్య గ్యాప్ తీసుకొచ్చిందట. ఎమ్మిగనూరు టీడీపీ శ్రేణులు ఎటువైపు వెళ్లాలో అర్థంకాక తల పట్టుకుంటున్నాయట.ఆలూరులో టీడీపీ నియోజకవర్గ మాజీ ఇంచార్జి వీరభద్రగౌడ్ వ్యక్తిగత ఆఫీస్ ఓపెన్ చేయడం కూడా చర్చగా మారింది. ఎమ్మిగనూరులో కోట్ల ఆఫీస్ ఓపెన్ చేసిన మరుసటి రోజే ఆలూరులో వీరభద్రగౌడ్ ఈ చర్యకు పాల్పడ్డారు. వాస్తవానికి ఆలూరు టీడీపీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాత. వీళ్లిద్దరికీ ఇప్పటికే విభేదాలు ఉన్నాయి. అందుకే వీరభద్రగౌడ్ తీరుపై చర్చ మొదలైంది. కోట్ల సుజాతకు పోటీగానే వీరభద్రగౌడ్ ఆఫీస్ ఓపెన్ చేశారని ప్రచారం జరుగుతోంది. అయితే వీరభద్ర గౌడ్ ఆఫీస్‌కు టీడీపీ జెండా కట్టలేదు. తన వ్యాపార కార్యకలాపాల కోసం మాత్రమే ఆఫీస్ ఏర్పాటు చేసుకున్నానని.. రాజకీయాలకు సంబంధం లేదని క్లారిటీ ఇచ్చారట వీరభద్రగౌడ్.ఈ సొంత దుకాణాలపై పార్టీలో రకరకాలుగా చర్చ జరుగుతోంది. ఎమ్మిగనూరులో పాగా వేసేందుకే కోట్ల ఆఫీస్ ఓపెన్ చేశారని కొందరు.. కోట్ల సుజాతకు పోటీగా టికెట్ కోసం అధిష్ఠానంపై ఒత్తిడి తెచ్చేందుకే అని వీరభద్రగౌడ్‌పై ప్రచారం మొదలైంది. ఎన్నికలకు ఇప్పటి నుంచే సిద్ధం కావడానికే వీరభద్రగౌడ్ ఈ ఎత్తుగడ వేసినట్టు టాక్. మరి.. ఈ వర్గపోరు రానున్న రోజుల్లో ఎలాంటి మలుపు తిరుగుతుందో చూడాలి.

# భగ్గుమంటున్న ఉత్తరాంధ్ర...?

విశాఖపట్టణం, డిసెంబర్ 10, (న్యూస్ పల్స్)2019 ఫిబ్రవరిలో అప్పటి రైల్వేశాఖ మంత్రి పీయూష్ గోయల్ విశాఖ కేంద్రంగా ప్రకటించిన దక్షిణ రైల్వే జోన్ ఏర్పాటు ప్రకటన తూచ్చేనా..? ఆంధ్రప్రదేశ్ విషయంలో మరో విభజన హామీకి కేంద్రం స్వస్తి పలికినట్లేనా..? అవుననే అంటున్నారు విశ్లేషకులు. ప్రస్తుత రైల్వే శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్ ప్రకటనతో విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ ఇక లేనట్లే అనేది తేలిపోయిందంటున్నారు. అయితే కేంద్రమంత్రి వైష్ణవ్ ప్రకటనపై ఉత్తరాంధ్ర వాసులు మాత్రం భగ్గుమ0టున్నారు. రైల్వే జోన్ సాధన కోసం మళ్లీ ఉద్యమ బాట పడతామంటున్నారు.మీరు ఎక్కాల్సిన రైలు జీవితకాలం లేటు అన్నారు ఓ మహాకవి. అది రైల్వే శాఖ పనితీరుకు పూర్తి నిదర్శనమనే చెప్పొచ్చు. 2019 ఫిబ్రవరిలో అప్పటి రైల్వేశాఖ మంత్రి పీయూష్ గోయల్ విశాఖ కేంద్రంగా దక్షిణ రైల్వే జోన్ ను ఏర్పాటు చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు. అదే ఏడాది మార్చిలో ఎన్నికల ప్రచారంలో ఏపీకి రైల్వే జోన్ కేంద్రం ఇస్తున్న కానుక అని ప్రధాని నరేంద్ర మోడీ సైతం ప్రకటించారు. కొత్త జోన్ ఏర్పాటు పనులను పర్యవేక్షించేందుకు ఒక అధికారి (ఓఎస్‌డీ) ని కూడా నియమించింది. ఆయన విశాఖ కేంద్రంలో పనిచేసారు. రాయగడ, విజయవాడ, విశాఖపట్నాలలో ఉద్యోగుల విభజన, జోన్ ఏర్పాటు ప్రక్రియకు సంబంధించిన పరిపాలన విషయాలు, ఇతర అభ్యంతరాలు, ఈ జోన్‌కు వచ్చే ఉద్యోగుల వివరాలను సేకరించి 2019 ఆగస్టులో దీనిపై కేంద్రానికి నివేదిక పంపారు ఓఎస్‌డీ. అయితే ఆ తర్వాత నుంచి రైల్వే జోన్కు సంబంధించి అంతకు మించి ఏ పనీ ముందుకు వెళ్లలేదు. ఓఎస్‌డీ పంపిన నివేదికలపై ఇంకా ప్రభుత్వం స్పందించలేదు.2019లో కేంద్రం ప్రకటనతో ఆందోళనలు ఆగిపోయాయి. జోన్ ఇచ్చినా ఉత్తరాంధ్రకు ఫలితం లేకుండా చేశారన్న కోపం ఉన్నా, ఎవరూ రోడ్డెక్కలేదు. ఎన్నికల తరువాత అడపా దడపా పలువురు ఎంపీలు పార్లమెంటులో ఈ అంశం లేవనెత్తినప్పటికీ కేంద్రంపై ఒత్తిడి తెచ్చేలా కార్యకలాపాలు మాత్రం పెద్దగా చేపట్టలేదు.ఓఎస్‌డీ పంపిన నివేదికపై రైల్వే శాఖ స్పందించలేదు.గతంలో ఎంపీ రామ్మోహన్ నాయుడు విశాఖ రైల్వే జోన్ గురించి పార్లమెంటులో ప్రశ్నించగా డీపీఆర్ ఆమోదించాల్సి ఉందని దానికి ఎంత సమయం పడుతుందో చెప్పలేమని అప్పటి రైల్వే శాఖ మంత్రి స్పష్టం చేశారు. ఇంతలోనే వాల్తేరు రైల్వే డివిజన్ను కొనసాగించాలంటూ ఈస్ట్ కోస్ట్ రైల్వే శ్రామిక్ సంఘ్ తాజాగా ఉద్యమాన్ని చేపట్టింది. ఇంతలోనే కేంద్రం షాకిచ్చింది. దేశంలో మొత్తం 17 రైల్వే జోన్లు ఉన్నాయని కొత్తగా రైల్వేజోన్ల ప్రతిపాదన లేదని బుధవారం రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ లోక్‌సభకు లిఖితపూర్వకంగా జవాబిస్తూ బా0బ్ పేల్చారు.ఇదే మంత్రి వారం రోజుల క్రితం (డిసెంబరు 1న) పలువురు ఎంపీలు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ కొత్త దక్షిణ కోస్తా జోన్‌కు 2020–21 బడ్జెట్‌లో రూ.40 లక్షలు కేటాయించామని.. ఈ జోన్‌కు తూర్పు కోస్తా రైల్వేలోని కొత్త రాయగడ డివిజన్‌తో కలిపి రూ.170 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశామని చెప్పారు. 2019 ఆగస్టులోనే దీని డీపీఆర్‌ను సమర్పించారనీ తెలిపారు.

వారం తిరిగేసరికి.. ఆ జోన్ ప్రస్తావనే లేకుండా సమాధానమివ్వడం కేంద్రం వైఖరిని తేటతెల్లం చేసింది. దీనికి ప్రధాన కారణం రైల్వేస్ను కార్పొరేట్ లకు కట్టబెట్టాలన్న ఉద్దేశమే అన్న వాదన వినిపిస్తోందికేంద్ర రైల్వేశాఖ మంత్రి వైష్ణవ్ ప్రకటనతో ఉత్తరాంధ్ర భగ్గుమంటోంది. రైల్వే జోన్ సాధన కోసం మళ్లీ ఉద్యమ బాటకు సిద్ధమవుతోంది. విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ ఏర్పాటు చేయాలని ఉత్తరాంధ్ర ప్రజలు మూడున్నర దశాబ్దాలుగా ఆందోళన చేస్తున్నారు. రాష్ట్ర విభజన చట్టంలోనూ ఈ హామీని పొందుపరిచారు. నూతన రైల్వే జోన్కు ఓఎస్డీగా నియమించి శ్రీనివాస్ ఆర్థిక, సాంకేతిక అంశాలన్నింటినీ పేర్కొంటూ జోన్ ఎలా ఏర్పాటు చేయాలో డీపీఆర్‌ను రెండేళ్ల క్రితమే రైల్వే బోర్డుకు పంపించారు. కానీ రైల్వే బోర్డు డీపీఆర్‌ను పక్కన పెట్టేసిందికేంద్ర మంత్రి ప్రకటనపై భగ్గుమన్న విశాఖ రైల్వేజోన్ సాధన సమితి రైల్వే జోన్ కోసం మళ్లీ తాము ఉద్యమబాట పడతామని అంటోంది. మంత్రి వ్యాఖ్యలను ఖండిస్తూ విశాఖపట్నం రైల్వేస్టేషన్ వద్ద విశాఖ రైల్వేజోన్ సాధన సమితి ఆందోళన చేపట్టింది. ఈసారి ఢిల్లీ కేంద్రంగా ఆందోళన చేపడతామని విశాఖ రైల్వేజోన్ సాధన సమితి కన్వీనర్ సత్యనారాయణ మూర్తి తెలిపారు.

# మళ్లీ బందరు పోర్టు వ్యవహారం

విజయవాడ, డిసెంబర్ 10, (న్యూస్ పల్స్)బందరు పోర్టు నిర్మాణంపై మళ్లీ ప్రజాభిప్రాయసేకరణకు కాలుష్య నియంత్రణ మండలి పూనుకుంది. 2016లో ఇచ్చిన పర్యావరణ అనుమతుల గడువు పూర్తవ్వడంతో ఈ నెల 15న ప్రజాభిప్రాయాన్ని మళ్లీ సేకరించేందుకు నోటిఫికేషన్ విడుదల చేసింది. పోర్టు ప్రభావిత ప్రాంతాలైన మచిలీపట్నం, పెడన, గూడూరు, బంటుమిల్లి తదితర మండలాల ప్రజలతో మచిలీపట్నంలోని కృష్ణా జిల్లా పరిషత్ కార్యాలయంలో ప్రజాభిప్రాయ సేకరణ జరపనున్నారు. పోర్టు నిర్మాణం కారణంగా వాయు, శబ్ద కాలుష్యం ఏర్పడుతుందా? పంటలకు, ఆక్వా, సాల్ట్ పరిశ్రమలకు ఏమైనా నష్టం జరుగుతుందా? అనే అంశాలపై ఆయా ప్రాంతాల నుంచి సమావేశానికి హాజరయ్యే ప్రజల నుంచి వివరాలు సేకరిస్తారు. వాటిని పరిశీలించి పోర్టు నిర్మాణానికి తిరిగి అనుమతులు ఇవ్వాల్సి ఉంటుంది.బందరు పోర్టు నిర్మాణానికి, రైల్వే, రోడ్డు అనుసంధానానికి 1,557 ఎకరాలు సేకరించాలి. పోర్టు నిర్మాణానికి మొత్తం 3,762 ఎకరాల భూమి అవసరం కాగా, ప్రభుత్వ భూమి, భూ సమీకరణ, భూ సేకరణ పద్ధతుల ద్వారా 2,328 ఎకరాలను సేకరించారు. ఇంకా 1,434 ఎకరాలు సేకరించాల్సి ఉంది. 3.6 కిలోమీటర్లు 60 మీటర్ల వెడల్పుతో రైల్వే లైను, 3.5 కిలోమీటర్లు 50 మీటర్ల వెడల్పుతో ప్రధాన రోడ్లు అనుసంధానానికి 224 ఎకరాలు అవసరం అవుతుందని అంచనా వేశారు. ఇప్పటికి 100.50 ఎకరాలు సేకరించారు.

## ఉగాది నాటికి 3 రాజధానల బిల్లు

విజయవాడ, డిసెంబర్ 10, (న్యూస్ పల్స్)మూడు రాజధానుల బిల్లు రెడీ అవుతుంది. అధికారులు, న్యాయనిపుణలు ఇదే పనిలో ఉన్నారు. జగన్ ఈ మేరకు అధికారులను ఎప్పటికప్పుడు బిల్లుల పురోగతిపై అడిగి తెలుసుకుంటున్నట్లు సమాచారం. వచ్చే ఉగాదికి ముందే బిల్లులను ఆమోదించుకోవాలన్నది జగన్ ఆలోచన. అందుకే అధికారులను జగన్ పరుగులు పెట్టిస్తునట్లు తెలుస్తోంది. ప్రతిరోజూ బిల్లు పురోగతిపై జగన్ స్వయంగా పాలో అప్ చేస్తున్నారంటున్నారు. రాజధానిని తరలించేందుకు.రాజధానుల బిల్లు, సీఆర్డీఏ రద్దు బిల్లులను జగన్ ప్రభుత్వం వెనక్కు తీసుకున్న సంగతి తెలిసిందే. వీటి స్థానంలో కొత్త బిల్లులు తెస్తామని కూడా జగన్ అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారు. జగన్ కు కూడా ఇంక సమయం లేదు. మూడేళ్లు మాత్రమే ఎన్నికలకు టైం ఉండటంతో వీలయినంత త్వరగా బిల్లులు ఆమోదించుకుని రాజధానిని తరలించాలన్న నిర్ణయంతో జగన్ ఉన్నారు. అందకోసం నిత్యం అధికారులను పురోగతిపై ప్రశ్నిస్తున్నారు. ఈసారి బిల్లులు ఎలాంటి న్యాయపరమైన చిక్కులు లేకుండా చూసేందుకు దాదాపు అన్ని రకాలుగా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. న్యాయస్థానాల్లో ఎలాంటి ఆటంకాలు కలగకుండా చూడాలని జగన్ పదే పదే అధికారులను, న్యాయనిపుణులు హెచ్చరిస్తున్నారు. ఉగాదికి ముందే శాసనసభ ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు పెట్టి మూడు బిల్లులను ఆమోదించుకోనున్నారు. రెండు సభల్లో తగినంత బలం ఉండటంతో ఆర్డినెన్స్ కూడా సులువుగానే వస్తుంది. దీనివల్ల న్యాయస్థానాలు కూడా పెద్దగా అభ్యంతరం పెట్టకపోవచ్చన్న అభిప్రాయం ప్రభుత్వ పెద్దల్లో వ్యక్తమవుతుంది. ఉగాది నాటికి విశాఖకు సచివాలయాన్ని, సీఎం కార్యాలయాన్ని తరలించే అవకాశాలున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈలోపు ఉద్యోగ సంఘాల సమస్యలను కూడా పరిష?కరించుకుని విశాఖ వెళ్లేందుకు జగన్ రెడీ అవుతున్నారు. ముహూర్తం ఉగాదికి పెట్టారన్నది పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం.

## ఏపీలో మల్లాది వాసు ఫ్యాన్స్

అనంతపురం, డిసెంబర్ 10, (న్యూస్ పల్స్)ఏపీలో వైసీపీ, టీడీపీ మధ్య రాజుకున్న రాజకీయ సెగల్లో.. వేలు పెట్టారు తెలంగాణకు చెందిన మల్లాది వాసు. వనభోజనాల్లో మల్లాది వాసు చేసిన కామెంట్స్ రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ చర్చగా మారాయి. వైసీపీ నేతలు గట్టిగానే కౌంటర్ చేశారు. ఆ తర్వాత ఈ ఎపిసోడ్ రకరకాలుగా మలుపులు తిరుగుతోంది. వాసు చేసిన కామెంట్స్‌తో వచ్చిన సమస్య సమసిపోతుంది అని అనుకుంటున్న తరుణంలో అనంతపురం జిల్లాలో అలజడి మొదలైంది. మల్లాది వాసును కీర్తిస్తూ ఎక్కడికక్కడ ఫ్లెక్సీలు వెలిశాయి. ఆయన పేరున యువసేనలు పుట్టుకొచ్చాయి. దీంతో వీటి వెనక ఎవరు ఉన్నారు? ఫ్లెక్సీలు కట్టి ఇస్తున్న సంకేతాలేంటి అనే ప్రశ్నలు జిల్లాలో చర్చగా మారాయి.అనంతపురంలోని బళ్లారి రోడ్డులో మాల్లాది వాసు అభిమానుల పేరుతో ఫ్లెక్సీలు పుట్టుకొచ్చాయి. కొన్ని ఫ్లెక్సీలలో హిందూపురం, ధర్మవరం అభిమానులు.. ఇట్లు మల్లాది యువసేన అని ప్రింట్ చేశారు. ఆ ఫ్లెక్సీలలో మల్లాది వాసు ఫొటోతోపాటు మాజీ సీఎం ఎన్టీఆర్, మాజీ మంత్రి పరిటాల రవీంద్ర ఇమేజ్‌లు పెట్టారు. ఇది పక్కా ప్లాన్ ప్రకారం జరిగినట్టుగా తెలుస్తోంది. అవి కూడా రాత్రికి రాత్రి ఒకేసారి కట్టేశారు. ఎవరి కంట పడకుండా.. సీసీ కెమెరాలకు చిక్కకుండా ఉండేందుకు ప్లేస్‌లు ఎంచుకుని ఫ్లెక్సీలను వేళ్లాడదీశారు. సాధారణంగా ఫ్లెక్సీలలో ఏదో ఒక మూల ప్రింటింగ్ ప్రెస్ పేరు ఉంటుంది. మల్లాది వాసు పేరుతో వెలిసిన ఫ్లెక్సీలలో అది కూడా లేకుండా జాగ్రత్త పడటం.. అజ్ఞాత అభిమానుల జాగ్రత్తలకు అద్దం పడుతుంది. ఫ్లెక్సీలపై ఒకవైపు పొలిటికల్ సర్కిళ్లలో చర్చ జరుగుతుంటే.. మరోవైపు పోలీసులు సైలెంట్‌గా జల్లెడ పడుతున్నారు. ఎవరీ పని చేశారు? వీటి వెనక ఉన్నదెవరు? అనేది కూపీ లాగుతున్నారట. టీడీపీ నాయకులను ప్రశ్నిస్తే.. మాకేం సంబంధం అని ముఖంమీదే చెప్పేస్తున్నారట. ఈ సమస్య అటు ఇటు తిరిగి తమ మెడకు ఎక్కడు చుట్టుకుంటుందో అని ఆంతరంగిక సమావేశాల్లో ఆందోళన చెందుతున్నారట తెలుగు తమ్ముళ్లు.మల్లాది వాసు చేసిన కామెంట్స్‌ను టీడీపీ నేతలు ఖండించలేదు.. అలాగని మద్దతు ప్రకటించలేదు. అలాంటప్పుడు ఫ్లెక్సీలు కట్టింది ఎవరు? దీనిపై పోలీసులు ఇప్పటికే ఒక అంచనాకు వచ్చినట్టు తెలుస్తోంది. విద్వేషాలు రెచ్చగొట్టే వారిపై చర్యలు ఉంటాయని పోలీసులు హెచ్చరిస్తున్నారట. మొత్తం మీద మల్లాది వాసు తెలంగాణలో చేసిన కామెంట్స్ ఏపీ రాజకీయాల్లోకే కాదు.. జిల్లాలకు కూడా పాకాయి.

## 11 నుంచి 14 వరకు అడ్వాన్స్ రిజర్వేషన్ రద్దు

తిరుపతి, డిసెంబర్ 10, (న్యూస్ పల్స్)తిరుమల తిరుపతి దేవస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. జనవరి 11 నుంచి 14వ తేదీ వరకు వసతి గదుల అడ్వాన్స్ రిజర్వేషన్‌ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. శ్రీవారి ఆలయంలో 2022 జనవరి 13న వైకుంఠ ఏకాదశి, జనవరి 14న వైకుంఠ ద్వాదశి పర్వదినాలను పురస్కరించుకొని జనవరి 11 నుంచి 14వ తేదీ వరకు వసతి గదుల అడ్వాన్స్ రిజర్వేషన్‌ను టీటీడీ రద్దు చేసింది. శ్రీవారి దర్శనానికి వచ్చే సామాన్య భక్తుల వసతికి పెద్దపీట వేస్తూ తిరుమలలోని అన్ని గదులను కరెంటు బుకింగ్ ద్వారా కేటాయించాలని టీటీడీ నిర్ణయించింది.ఎమ్‌బీసీ 34, కౌస్తుభం విశ్రాంతి భవనం, టీబీసీ కౌంటర్, ఏఆర్‌పీ కౌంటర్లలో 2022 జనవరి 11వ తేదీ తెల్లవారు జామున 12 గంటల నుంచి 14వ తేదీ అర్థరాత్రి 12 గంటల వరకు గదులు కేటాయింపు రద్దు చేశారు. జనవరి 11 నుంచి 14వ తేదీ వరకు దాతలకు గదుల కేటాయింపు ప్రివిలేజ్ ఉండదు. శ్రీవారి దర్శనార్థం వచ్చే ప్రముఖులకు వెంకట కళానిలయం, రామరాజ నిలయం, సీతా నిలయం, సన్నిధానం, గోవింద సాయి విశ్రాంతి గృహాల్లో అలాట్‌మెంట్ కౌంటర్లు ఏర్పాటుచేసి గదులు కేటాయిస్తారు. ప్రముఖులకు గరిష్టంగా 2 గదులు మాత్రమే కేటాయిస్తారు. సామాన్య భక్తులకు సీఆర్వో జనరల్ కౌంటర్ ద్వారా గదులు మంజూరు చేస్తారు. శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులు ఈ విషయం గుర్తించాలని టీటీడీ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది.మరోవైపు, తిరుమలలో శ్రీవారి భక్తులకు కొత్త కష్టాలు వచ్చిపడ్డాయి. కాంట్రాక్ట్ కార్మికులు టీటీడీ కార్పొరేషన్‌లో కలపాలంటూ ఆందోళన చేస్తున్నారు. దీంతో తిరుమలలో పారిశుధ్య పనులు నిలిచిపోవడంతో గదుల కోసం భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు టీటీడీ అధికారుల ఒత్తిడితో కాంట్రాక్టర్ సంస్థలు గదులను ఒరకొరగా శుభ్రం చేయిస్తున్నాయి. ఉదయం 6 గంటల నుంచి వేచి ఉన్నా గదులు కేటాయించడం లేదని కొందరు ఆవేదన వ్యక్తం చేశారు. గదుల కేటాయింపుపై భక్తులు దాదాపుగా రెండు గంటల సమయం పాటు వేచి ఉండాల్సి వస్తున్నట్లు తెలుస్తోంది. ఇదిలావుంటే, నిరసనలో ఉన్న కార్మికులు వెంటనే విధుల్లో చేరకపోతే వారిని తొలగించి కొత్తవారిని నియమించుకోవాలని ఆ ప్రైవేటు సంస్థను టీటీడీ ఆదేశించింది.

# ఐదు రూపాయిలకు పడిపోయిన నిమ్మ

ఏలూరు, డిసెంబర్ 10, (న్యూస్ పల్స్)నిమ్మ రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. పండించిన పంటకు గిట్టుబాటు ధర రాక నష్టాలు మూటగట్టుకోవాల్సిన దుస్థితి దాపురించింది. ముఖ్యంగా కౌలు రైతులు భారీ నష్టాలను చవిచూస్తూ అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో దాదాపు 50 వేల ఎకరాల్లో నిమ్మ సాగవుతోంది. అత్యధికంగా నిమ్మ ఎగుమతి జరిగే జిల్లాల్లో పశ్చిమగోదావరి ఒకటి. ఏలూరు, దెందులూరు, గోపాలపురం, జంగారెడ్డిగూడెంల్లో నిమ్మ మార్కెట్లు ఉన్నాయి. సీజన్‌లో రోజుకు 200 లారీల వరకూ నిమ్మ ఎగుమతి అవుతుంది. అంత పెద్ద ఎత్తున నిమ్మ సాగు ఉన్నా, ప్రభుత్వం నుంచి రైతులకు సరైన సహకారం లేకుండాపోయింది. ఏడాది పొడవునా నిమ్మ దిగుబడి ఉన్నప్పటికీ మార్చి, ఏప్రిల్, అక్టోబర్, నవంబర్ మాసాల్లో నిమ్మ సీజన్ ఎక్కువగా ఉంటుంది. గడిచిన రెండేళ్లుగా నిమ్మకు సరైన ధర లేక రైతులు తీవ్ర నష్టాలను చవిచూస్తున్నారు. ప్రస్తుతం నిమ్మ దిగుబడి ఎక్కువగా వస్తోంది. ధర మాత్రం కిలో ఐదు రూపాయలు, ఆరు రూపాయలు మాత్రమే లభిస్తోంది. కనీసం కోత ఖర్చులు కూడా రావడం లేదని రైతులు గగ్గోలు పెడుతున్నారు.ఎకరా నిమ్మ సాగుకు ఎరువులు వంటి అన్నింటికీ కలిపి రూ.45 వేల నుంచి రూ.50 వేల వరకూ ఖర్చవుతోంది. కౌలు రైతులు అదనంగా కౌలు నిమిత్తం ఎకరాకు రూ.50 వేలు చెల్లించాల్సి వస్తోంది. ఏడాది పొడవునా బాగా



పంట దిగుబడి వస్తే 50 కిలోల బరువుగల 200 బస్తాల దిగుబడి వస్తోంది. గడిచిన రెండేళ్లుగా నిమ్మ ధర ఆశాజకంగా లేదు. ప్రస్తుతం కిలో ధర ఐదు రూపాయలకు పడిపోయింది. బస్తా నిమ్మకాయలు కోసేందుకు ఒక వ్యక్తి పని చేయాల్సి ఉంటుంది. కూలి నిమిత్తం రోజుకు రూ.250, తోట నుంచి మార్కెట్‌కు తీసుకెళ్లేందుకు ఆటో కిరాయి రూ.50, దిగుమతికి బస్తాకు రూ.పది, వ్యాపారి కమీషన్ నూటికి రూ.ఎనిమిది ఇవ్వాల్సి ఉంటుంది. ధర లేకపోవడంతో అదనంగా చేతి సొమ్ము రూ.50కిపైగా ఖర్చు పెట్టాల్సి వస్తోందని రైతులు లబోదిబోమంటున్నారు. 200 బస్తాల దిగుబడి వచ్చినా సరైన ధర రాకపోవడంతో ఏడాది కష్టపడినా వచ్చే సొమ్ము రూ.50 వేల నుంచి రూ.60 వేలు మించడం లేదు. పెట్టుబడి, కౌలు కలిపి మొత్తం రూ.లక్ష వరకూ అవుతోంది. దీంతో, నిమ్మ సాగుపై రైతులు విరక్తి చెందుతున్నారు.

ఆరెకరాల్లో నిమ్మతోట సాగు చేస్తున్నాను. గడిచిన రెండేళ్లుగా సరైన ధర రావడం లేదు. ప్రస్తుతం కిలో నిమ్మ ధర రూ.ఐదు పలుకుతోంది. 50 కిలోల నిమ్మ బస్తా అమ్మితే రూ.250 రావడం గగనంగా మారింది. బస్తా నిమ్మకాయలు కోసి మార్కెట్‌కు తరలించేందుకు ఖర్చు రూ.300 వరకూ అవుతోంది. ఖర్చులు సైతం రావడం లేదు.నిమ్మ సీజన్ లేనప్పుడు ధర పెరుగుతోంది. పంట వచ్చేటప్పటికి కిలో రూ.ఐదు, రూ.ఆరుకు కొనుగోలు చేస్తున్నారు. ప్రస్తుతం నిమ్మ ధర అత్యంత దారుణంగా రూ.ఐదు పలుకుతోంది.కనీసంగా కిలో రూ.30 ఉంటే రైతులకు ఎంతోకొంత మిగులు ఉంటుంది. లేకపోతే ఏడాది కష్టపడినా అప్పులు తప్ప ఏమీ మిగలడం లేదు.

## యాధేచ్ఛగా నకిలీ టీపోడి తయారీ

కాకినాడ డిసెంబర్ 10, (న్యూస్ పల్స్)నకిలీ టీ పొడి తయారీ చేసి సొమ్ములు చేసుకుంటూ కొందరు సామాన్యుల ఆరోగ్యాలను హరిస్తున్నారు. వీరు జీడిపిక్కలు, చింత పిక్కలు వంటి వస్తువులను ముడిసరుకుగా చేసుకొని వ్యాపారాలు సాగిస్తున్నారు. వీటితో చేసే పొడికి కొన్ని రకాల రసాయనాలు కలిపి రంగు వచ్చేలా చేసి కిలో 200 నుండి 300 వరకు విక్రయిస్తున్నారు. ఇలాంటి దందాలు రాష్ట్రంలో అనేక చోట్ల ఉన్నప్పటికీ తూర్పు గోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు గ్రామంలో ఇదంతా ప్రత్యక్షంగా సాగడం మరో విశేషం. ఇక్కడ రైస్ మిల్ కు సంబంధించి గోదాములను అద్దెకు తీసుకుని బూట్ పాలిష్ పేరుతో నకిలీ టీ పొడి తయారుచేసి సొమ్ము చేసుకోవడమే కాక ప్రజల ఆరోగ్యంపై కాటు వేస్తున్న విషయం ఇటీవల కొంతమంది విలేకరులు సందర్శించడం వల్ల బయటపడింది. అక్కడ పనిచేస్తున్న కూలీలు ఇది బూట్ పాలిష్ సంబంధించినదని సమాధానమిచ్చారు అయితే ఈ సరుకును ఎక్కడికి సరఫరా చేస్తున్నారని అడిగిన ప్రశ్నకు వారి నుండి సమాధానం లేదు. అయితే ఇక్కడి ప్రజలు మాత్రం భారీగా నకిలీ పొడి తయారుచేయడం వాస్తవమేనని రాత్రి సమయాల్లో ఈ టీ పొడి బస్తాలు కట్టి ఆటోలు లారీలు ద్వారా వివిధ జిల్లాలకు తరలిస్తున్నారని అంటున్నారు అయితే ఇలా వెళ్లిన ముడిసరుకు రసాయనాలను జోడించి చిన్న చిన్న కవర్లలో కేజీ అరకేజీ పొట్లాలు గా తయారుచేసి 2 తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా ఇటు ఒరిస్సా వరకు ఈ విక్రయాలు సాగిస్తున్నారు. ఈ టీ పొడి తాగితే అనేక జీర్ణకోశ వ్యాధులు వస్తాయని వైద్యులు చెబుతున్నారు.ఇక్కడ ఇంత జరుగుతున్నా ఎవరికి అందే మామూళ్లు వారికి అందుతుండడంతో అధికారులు ఎవరూ కూడా ఇటువైపు కన్నెత్తి చూడడం లేదు అనే విమర్శలు వినిపిస్తున్నాయి. అయితే ఈ తతంగాన్ని మీడియా చిత్రీకరిస్తూ అధికారులకు సమాచారం ఇవ్వడంతో అక్కడకు చేరుకున్న పోలీసులు రెవెన్యూ అధికారులు తనిఖీ నిర్వహించి ముడిసరుకు శాంపిల్స్ తీసుకున్నారు. విషయాన్ని జిల్లా ఫుడ్ అధికారులకు తెలిపామని వారు చెప్పారు.ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుకుంటున్న ఇటువంటి ప్రొడక్టులను పూర్తిస్థాయిలో అరికట్టాలని శాంపిల్స్ తీసుకుని తమ పని పూర్తయినట్లు గా అధికారులు వ్యవహరిస్తే అనేకమంది అనారోగ్యంతో ప్రాణాలు కోల్పోతారని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

## కాంగ్రెస్ పార్టీ ప్రజా పోరాట నిరాహారదీక్ష

### కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాల పై నిరసన

### పెట్రోల్, డీజిల్ నిత్యావసర ధరలు తగ్గించాలని డిమాండ్

విశాఖపట్నం డిసెంబర్ 10, (న్యూస్ పల్స్)రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ శైలజనాథ్ ఆదేశాల మేరకు మండలంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరకు పార్లమెంటు డిస్ట్రిక్ట్ ఇంచార్జ్ పాచిపెంట శాంతి కుమారి ఆధ్వర్యంలో ప్రజా పోరాట నిరాహార దీక్ష చేపట్టారు పాచిపెంట శాంతి కుమారి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగడుతూ రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతోందని ఓటిఎస్ విధానం వల ప్రజలపై భారం పడుతుందని ఓటిఎస్ విధానం రద్దు చేసి పేద ప్రజలకు సంపూర్ణ గృహ హక్కు పట్టాలు ఉచితంగా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు ఇప్పటికే నిత్యావసర ధరలు ఆకాశాన్నంటి ప్రజల నడ్డి విరుస్తున్నాయని ప్రజలు కష్టాల్లో ఉంటే కొత్త కొత్త విధానాలను ప్రవేశపెట్టి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన యువతి, యువత డిగ్రీలు,పీజీలు,ఉన్నత చదువులు చదివి ఎటువంటి ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగులుగా ఉన్నారని తక్షణమే ఐటిడిఎ పరిధిలో ఉన్న మెగా డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయాలని అలాగే భాషా వాలంటీర్లను తక్షణమే రెన్యూవల్ చేయాలని బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకాన్ని పునః ప్రారంభించి కొనసాగించాలని డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 14,15,వ ఆర్థిక సంఘం నిధులు రాష్ట్ర ప్రభుత్వం మళ్లింపు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు పంచాయతీ సర్పంచ్ ల ప్రమేయం లేకుండా నిధులు మళ్లించి అవమానించారని పంచాయతీ పరిధిలోని ఉన్న గ్రామాల అభివృద్ధికి అడ్డుపడుతున్నారని గ్రామాల లో కొలాయి,కల్వార్ట్,కుండి, రిపేరు పనులు చేయించాలన్న చాలా ఇబ్బందికరమైన పరిస్థితి లో సర్పంచ్ లు ఉన్నారని అన్నారు ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు రక్షణ కవచంగా వెన్నెముక గా ఉండే జీవో నెంబర్ 3 పునరుద్ధరణ చేసి చట్ట భద్రత కల్పించాలని తక్షణమే పెట్రోల్, డీజిల్,వంట గ్యాస్,నిత్యవసర ధరలు తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ప్రజలందరు గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెబుతారని అన్నారుఈ కార్యక్రమంలో అరకు యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మొస్య ప్రేమ్ కుమార్, శెట్టి భగత్ రాం,కొర్రా కోమటి,తడబారికా భీమరాజు,కొర్రా నీరజ,వేంగడ నీలకంఠం, పార్టీ శ్రేణులు, నాయకులు, పాల్గొన్నారు.

## మరింత పెరగనున్న వాహనాల ధరలు



ముంబై, డిసెంబర్ 10, (న్యూస్ పల్స్)మన దేశంలో అతిపెద్ద వాణిజ్య వాహనాల తయారీ సంస్థ షాకింగ్ న్యూస్ చెప్పింది. తమ వాణిజ్య వాహనాల ధరలను జనవరి 1 నుంచి 2.5 శాతం పరిధిలో పెంచనున్నట్లు ప్రకటించింది. మధ్యస్థ, భారీ వాణిజ్య వాహనాలు, ఇంటర్మీడియట్, తేలికపాటి వాణిజ్య వాహనాలు, చిన్న వాణిజ్య వాహనాలు బస్సుల విభాగాలలో ధరల పెంపు వ్యక్తిగత మోడల్, వాహనం వేరియంట్ ఆధారంగా ఉంటుందని టాటా మోటార్స్ ఒక ప్రకటనలో తెలిపింది.ఉక్కు, అల్యూమినియం, ఇతర విలువైన లోహాలు వంటి వస్తువుల ధరల పెరుగుదల, ఇతర ముడి పదార్థాల అధిక ధరలతో పాటు, ఇతర ఖర్చులు కూడా పెరిగిపోవడం వాణిజ్య వాహనాల ధరల పెంపునకు కారణంగా మారింది" అని టాటా మోటార్స్ పేర్కొంది. వివిధ స్థాయిల తయారీలో పెరిగిన వ్యయాలలో గణనీయమైన భాగాన్ని కంపెనీ గ్రహిస్తుండగా, టాటా మోటార్స్ ఇలా చెప్పింది.. "మొత్తం ఇన్‌పుట్ ఖర్చులు బాగా పెరగడం వల్ల కొద్దిపాటి ధరల పెంపు ద్వారా కొంత పొందడం అత్యవసరం.".ఒక పక్క కరోనా ఇబ్బందులు. మరో పక్క ఇంధనాల ధరల పెరుగుదల ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఇప్పుడు వీటికి తోడుగా అటు పాసెంజర్ వాహనాలు.. ఇటు కమర్షియల్ వాహనాల ధరలు కూడా పెరుగుతుండడం ప్రజలకు తీవ్ర ఇబ్బందులను కలిగించే అంశమే. ఇప్పటికే తమ వాహనాల ధరలు పెంచుతున్నట్టు దాదాపుగా అన్ని ఆటోమొబైల్ కంపెనీలు ప్రకటించాయి. ఈ నేపథ్యంలో కమర్షియల్ వాహనాల ధరలు పెరగడం మరింత భారంగా మారనుంది.ఇదిలా ఉండగా సోమవారం, బొంబైలో టాటా మోటార్స్ షేర్లు 2.53% తగ్గి ?467.95 వద్ద ముగిసింది. ఇక ఈ నెల ప్రారంభంలో మారుతీ సుజుకి కూడా వివిధ ఇన్‌పుట్ ఖర్చుల పెరుగుదల కారణంగా జనవరి 2022లో ధరలను పెంచనున్నట్లు ప్రకటించింది. వివిధ మోడళ్లపై ధరల పెంపు మారుతుందని కంపెనీ తెలిపింది. హోండా, రెనాల్ట్ కూడా పెరుగుతున్న ఇన్‌పుట్ ఖర్చుల ప్రభావాన్ని తగ్గించడానికి వచ్చే ఏడాది జనవరి నుండి వాహనాల ధరలను పెంచాలని చూస్తున్నాయి. మరోవైపు, పెరుగుతున్న ఇన్‌పుట్, కార్యాచరణ ఖర్చుల కారణంగా జనవరి 1 నుండి దాని ధరల పెరుగుదల మొత్తం మోడల్ శ్రేణిలో 3% వరకు ఉంటుందని ఆడి తెలిపింది.

## ఒమిక్రాన్ వేరియంట్ వైరస్......యంత్రాంగం అప్రమత్తం కావాలి

ఏలూరు, డిసెంబర్ 10, (న్యూస్ పల్స్)కోవిడ్-19 ఒమిక్రాన్ వేరియంట్ వైరస్ ఇతర రాష్ట్రాలలో ప్రభావం ఉన్నందున మన జిల్లాలో ముందస్తు ఏర్పాట్లు చేసేందుకు యంత్రాంగం అప్రమత్తం కావాలని జిల్లా కలెక్టర్ శ్రీ కార్తికేయ మిశ్రా సూచించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయం నుండి డి ఆర్ డి వో లు ,మున్సిపల్ కమిషనర్లు , మునిసిపల్ ప్రాంతాలలోని తాసిల్దార్లు , ఎంపీడీవోల తో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ లో ఆయన మాట్లాడుతూ జిల్లా లో ఒమిక్రాన్ వైరస్ వ్యాప్తిని అడ్డుకోవడానికి వైద్య అధికారులు, జిల్లా యంత్రాంగం అన్ని విధాల సంసిద్ధం కావాలని కలెక్టర్ అన్నారు. కోవిడ్ నిబంధనల అమలులో రాజీ పడరాదని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులు , నోటిఫై చేసిన ప్రైవేట్ ఆసుపత్రులు అన్ని సిద్ధం చేయాలని ఆయన ఆదేశించారు ప్రతి ఒక్కరూ మాస్కు ధరించే విధంగా అన్ని మున్సిపాలిటీలలో ప్రత్యేక మాస్క్ డ్రైవ్ నిర్వహించాలని , మాస్క్ పెట్టుకొని వారి కి రూ. 100 ఫైన్ వేయాలని ఆయన సూచించారు . అన్ని పాఠశాలలు , కళాశాలల్లో కూడా విధిగా మాస్క్ ధరించే విధంగా సంబంధిత అధికారులు చూడాలని , ప్రతి కళాశాలలో కోవిడ్ నిబంధనలు నూటికి నూరు శాతం పాటించాలని ఆయన ఆదేశించారు. షాపులు , మాల్స్ , బహిరంగ ప్రదేశాలలో విధిగా మాస్కులు ధరించే విధంగా చూడాలని ఆయన అన్నారు . షాపులు , మాల్స్ కోవిడ్ నిబంధనలు పాటించక పోయినట్లయితే రూ. 10 వేల నుండి 25 వేల రూపాయల వరకు ఫైన్ విధించాలని ఆయన ఆదేశించారు. కోవిడ్ నిబంధనల ఉల్లంఘన తీవ్రతను బట్టి ఒకటి, రెండు రోజులు షాప్ కూడా క్లోజ్ చేయవచ్చునని ఆయన తెలిపారు. మార్కెట్ కమిటీ అసోసియేషన్లు కోవిడ్ పై అప్రమత్తంగా ఉండి అక్కడకు వచ్చే వారిని అప్రమత్తం చేయాలని ఆయన అన్నారు . ప్రజలు ఎక్కువ గుమీ గూడ కుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. జిల్లా కేంద్ర ఆస్పత్రిలో , జంగారెడ్డిగూడెం ఏరియా ఆస్పత్రిలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న టెస్టిగ్ లాబ్స్ ఈనెల 25 వ తేదీ వరకు సిద్ధం చేయాలని ఆయన అన్నారు. జిల్లాలో ఆక్సిజన్ ప్లాంట్ లు పనిచేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన సూచిచారు. ఆక్సిజన్ ప్లాంట్ అన్నిటిని ఈనెల 20వ తేదీ నాటికి వినియోగంలోకి తేవాలని ఆయన ఆదేశించారు. ఒమిక్రాన్ హెచ్చరికల నేపథ్యంలో కోవిడ్-19 పరీక్షల సామర్థ్యాన్ని పెంచాలని కలెక్టర్ ఆదేశించారు. కోవిడ్ నియంత్రణపై ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాలు అమలు చేయడానికి నోడల్ అధికారులు అప్రమత్తం కావాలన్నారు. నిర్దేశించిన లక్ష్యం మేరకు టీకా ప్రక్రియ జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఒమిక్రాన్ వైరస్ హెచ్చరికలతో వైద్యశాలలు, అలాగే ఔషధాలను సమకూర్చుకోవాలన్నారు. ఆసుపత్రులలో వైద్యులు, సిబ్బంది, బెడ్లు, ఆక్సిజన్, మానవ వనరులు సమకూర్చుకోవాలని ఆయన చెప్పారు. వైరస్ బాధితుల కోసం ప్రభుత్వ వైద్యశాలలలో ఆక్సిజన్, వి.ఎస్.ఎ. ప్లాంట్లు, బెడ్లు, మౌలిక సదుపాయాల కల్పనపై నోడల్ అధికారులు ప్రత్యేకదృష్టి సారించాలన్నారు. అధికారులంతా సమన్వయంతో పనిచేస్తేనే మెరుగైన ఫలితాలు లభిస్తాయన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ (అభివృద్ధి) హిమాన్షు శుక్లా, జాయింట్ కలెక్టర్ (సంక్షేమం) పద్మావతీ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.రవి , జి.జి. హెచ్. సూపరింటిండెంట్ డాక్టర్ఏ విఆర్ మోహన్ , నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గందరగోళం మధ్య జీవీఎంసీ భేటీ

విశాఖపట్నం శుక్రవారం ఉదయం ప్రారంభమయిన జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలఇటీవల మృతి చెందిన మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్యకు, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ బిపిన్ రావత్తో సహా మృతి చెందిన వారికి కౌన్సిల్ సంతాపం తెలిపింది. కౌన్సిల్ ఎజెండాలోని 26 అంశాలపై చర్చ జరుగుతున్న దశలో ఆస్తిపన్ను,ఓటిఎస్ విధానంపై ప్రతిపక్షాలు నిరసనకు దిగడంతో సమావేశంలో గందరగోళ పరిస్థితులు తలెత్తాయి.అయితే కౌన్సిల్ లో జీరో అవర్ కోసం పట్టుపట్టిన ప్రతిపక్షాలకు అజెండాలో అంశాలు పూర్తి అయిన తర్వాత జీరో అవర్ ఇస్తానని మేయర్ హరివెంకటకుమారి చెయ్యడంతో మరింత ఆందోళన ఉధృతం చేశారు.ఈ క్రమంలో మేయర్ పోడియం వద్ద టిడిపితో సహా ప్రతిపక్షాలు బైటాయించి నిరసన వ్యక్తం చేశారు.

## భార్య తలనరికిన భర్త

### తలతో పోలీసులకు లొంగిబాటు

రాజేంద్రనగర్ డిసెంబర్ 10, (న్యూస్ పల్స్)రాజేంద్ర నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం జరిగింది. భార్య సమ్రీన్ బేగం ను భర్త పర్వేజ్ దారుణంగా హత్య చేసాడు. అక్రమ సంబంధం ఉందంటూ అనుమానంతో భార్యను హత్య చేసిన అనంతరం తలకాయ తో పోలీస్ స్టేషన్లో లొంగిపోయాడు. సమ్రీన్ బేగం కు ఇద్దరు ఆడపిల్లలు ఒక బాబు వున్నారు. గంజాయి మత్తులోనే పర్వేజ్ ఈ దారుణానికి పాల్పడ్డాడని స్థానికులు తెలుపుతున్నారు. కుటుంబ సభ్యులంతా రాజేంద్రనగర్ అత్తాపూర్ అవుట్ పోస్టులో ఫిర్యాదు చేశారు . సమ్రీన్ బేగం తలను కత్తితో మొండాన్ని వేరు చేశాడు. మొండాన్ని తీసుకొని మోటార్ సైకిల్ పై ముందు పెట్టుకుని ఒక టవల్ తలను చుట్టుకొని తీసుకువచ్చి పోలీసులకు లొంగిపోయాడు. గత ఈ సంవత్సరం నుండి పర్వేజ్ కి సమీనా బేగంకి మధ్యల గొడవలు జరగడం అక్రమ సంబంధం అనుమానం ఉండటం తో మృతురాలు తన తల్లి వద్ద ఉంటుందని కుటుంబ సభ్యులు తెలిపారు. గత వారంలోనే పర్వేజ్ కుటుంబ సభ్యులు వచ్చి భార్యాభర్తలు కలిసి ఉంటే బాగుంటుందని సముదాయించారు. దాంతో సమ్రీన్ బేగం భర్త ఇంటికి వచ్చింది.

## రామచంద్రపురం సబ్ జైలు లో రిమాండ్ ఖైదీ మృతి

రామచంద్రాపురంతూర్పు గోదావరి జిల్లా రామచంద్రపురం సబ్ జైలు లో రిమాండ్ ఖైదీ మృతి చెందాడు. మండపేట మండలం అర్తమూరు గ్రామానికి చెందిన కర్రి అచ్చిరెడ్డి(51) ని సారా కేసులో ఆలమూరు ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేసారు. అచ్చిరెడ్డి ని ఈ నెల 7న రామచంద్రపురం అడిషినల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ కోర్టులో హాజరుపరచగా కోర్టు అచ్చిరెడ్డికి 15 రోజులపాటు రిమాండ్ విధించింది. సబ్ జైలు లో రిమాండ్ లో ఉండగా అచ్చిరెడ్డి అనారోగ్యానికి గురికావడంతో ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. ఘటనపైపై రామచంద్రపురం ఎస్.ఐ.సురేష్ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే, ఆలమూరు ఎక్సైజ్ పోలీసులు అచ్చిరెడ్డి ని అక్రమంగా సారాకేసులో ఇరికించి తీవ్రంగా కొట్టడం వల్లనే అచ్చిరెడ్డి మరణించారని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. అచ్చిరెడ్డి కి ఎటువంటి అనారోగ్య సమస్యలు లేవు. అయనను ఆసుపత్రిలో చేర్పించినట్లు కూడా తమకు సమాచారం ఇవ్వలేదు. అచ్చిరెడ్డి మృతదేహం పై గాయాలున్నాయని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.

ఆర్డీఓ విచారణ:

అచ్చిరెడ్డి మృతి పై రామచంద్రపురం ఆర్డీఓ పి.సింధు సుబ్రహ్మణ్యం విచారణ చేపట్టారు. సబ్ జైలు అధికారులను, రిమాండ్ ఖైదీ లను, ఏరియా ఆసుపత్రి వైద్యులను విచారించారు. మార్చురీ లో ఉన్న అచ్చిరెడ్డి మృతదేహాన్నీ వైద్యుల సమక్షంలో ఆర్డీఓ పరిశీలించారు. అచ్చిరెడ్డి మృతి పై ప్రాథమిక విచారణ పూర్తి చేసారు. పోస్టుమార్టం నివేదిక వస్తేనే గాని అచ్చిరెడ్డి మృతికి కారణాలు చెప్పలేమని ఆమె అన్నారు.

## మళ్లీ టీడీపీ వైపు చూపు..

అనంతపురం, డిసెంబర్ 10, (న్యూస్ పల్స్)ఎన్నికలు దగ్గర పడే కొద్దీ తమ రాజకీయ భవిష్యత్ కోసం నేతలు చివరి నిమిషం వరకూ ప్రయత్నిస్తూనే ఉంటారు. తాము ఉన్న పార్టీలో తమకు గౌరవం, టిక్కెట్ వస్తుందన్న నమ్మకం లేకపోతే ఇక పార్టీని వీడటం ఖాయం. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ లో కూడా అదే జరుగుతుంది. వైసీపీలో ఉన్న అసంతృప్తి నేతలు టీడీపీ వైపు చూస్తున్నారు. మరో వైపు చంద్రబాబు చివరి నిమిషంలో వస్తే కుదరదని చెప్పడంతో టీడీపీ వైపు దూకేందుకు కొందరు నేతలు ప్రయత్నాలు ప్రారంభించినట్లు తెలిసింది. వైసీపీలో ప్రాధాన్యత లేక... అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గంలో మాజీ మంత్రి శమంతకమణి, ఆమె కూతురు మాజీ ఎమ్మెల్యే యామిని బాలలు టీడీపీ వైపునకు వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని తెలుస్తోంది. వారికి వైసీపీలో తగిన పదవులు లభించక పోవడం, ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పట్టించుకోక పోవడంతో మనస్తాపంతో ఉన్నారు. వైసీపీలో తాము కొనసాగితే రాజకీయంగా భవిష?యత్ ఉండదని వారు భావిస్తున్నారు. శమంతకమణి కాంగ్రెస్ నుంచి టీడీపీలోకి వచ్చారు. టీడీపీలో చంద్రబాబు సముచిత గౌరవాన్ని ఇచ్చారు. శమంతకమణికి ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. ఆమె కూతురు యామినీ బాలకు 2014లో ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వడంతో ఆమె గెలిచారు. కానీ 2019 ఎన్నికల్లో వీరికి టిక్కెట్ ఇవ్వకుండా జేసీ అనుచరులైన బండారు శ్రావణికి చంద్రబాబు టిక్కెట్ ఇచ్చారు. దీంతో వీరు వైసీపీలోకి జంప్ చేశారు. వైసీపీలో చేరిన తర్వాత అనేక పదవుల కోసం ఎదురు చూశారు.. కానీ ఎమ్మెల్సీ పదవిని ఆశించిన శమంతకమణికి నిరాశ ఎదురయింది. భవిష్యత్ లో కూడా వస్తుందన్న ఆశలేదు. ఇక వచ్చే ఎన్నికల్లోనూ తమ కుటుంబానికి టిక్కెట్ లభిస్తుందన్న గ్యారంటీ లేదు. ఎందుకంటే ఇక్కడ జొన్నలగడ్డ పద్మావతి, ఆమె భర్త సాంబశివారెడ్డి స్ట్రాంగ్ అయ్యారు. టీడీపీ పరిస్థి?తి టీడీపీ నుంచి హామీ లభిస్తే దూకేందుకు సిద్ధంగా ఈ తల్లీ కూతుళ్లున్నారు. మరి చంద్రబాబు వీరి రాకకు ఓకే చెబుతారా? లేదా? అన్నది చూడాల్సి ఉంది.

## భార్యను హతమార్చిన భర్త

ఒంగోలు డిసెంబర్ 10, (న్యూస్ పల్స్)తాను మారానని భార్యను, అత్తామామలను నమ్మించాడు. బాగా చూసేకుంటునని ప్రమాణం చేసాడు. భార్యను తనింటికి తీసుకువచ్చాడు. పాత కోపం బయటకు వచ్చింది. అంతే,భార్యపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. భర్త మారాడనికున్న ఆ భార్య అక్కడికక్కడే ప్రాణాలు వదిలింది. ఈ ఘటన కర్నూలు జిల్లా బేతంచర్ల సమీపంలోని బైడ్ పేట గ్రామాంలో జరిగింది. వివరాలు ఇలా వున్నాయి. ప్రకాశం జిల్లా కొమరోలు మండలం గుండ్రెడ్డిపల్లి గ్రామానికి చెందిన దూదేకుల హుస్సేన్ బి ని కర్నూలు జిల్లా బేతంచర్ల సమీపంలోని బైడ్ పేట కు చెందిన హుస్సేన్ భాషాకు ఇచ్చి తల్లిదండ్రులు వివాహం చేశారు. ఆరు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. అయితే హుస్సేన్ భాషా పర స్త్రీలతో అక్రమ సంబంధం పెట్టుకొని భార్యను తరచు వేధిస్తూ ఉండేవాడు. భర్త వేధింపులు తట్టుకోలేక హుస్సేన్ బి ఇటీవల కొమరోలు మండలం గుండ్రెడ్డి పల్లి గ్రామానికి వచ్చి తల్లిదండ్రుల వద్దే ఉంటుంది. భార్య హుసేన్ బిను తీసుకువెళ్లేందుకు వచ్చిన హుస్సేన్ భాషా అత్తమామలతో తను మారినట్లు భార్యను బాగా చూసుకుంటాను అని చెప్పి నమ్మించి తిరిగి తన స్వగ్రామానికి బేతంచెర్లకు తీసుకువెళ్ళాడు. అప్పటికే భార్య పై కోపం పెంచుకుని ఉన్న హుస్సేన్ భాషా భార్యపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. దీంతో హుస్సేన్ బి ఆ మంటల్లో చిక్కుకొని ప్రాణాలు వదిలింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు.

## చంద్రగిరిలో దొంగల హల్ చల్

చిత్తూరు డిసెంబర్ 10, (న్యూస్ పల్స్)గడిచిన వారం రోజుల్లో చిత్తూరు జిల్లా చంద్రగిరిలో జరిగిన వరుస దొంగతనాలతో మండల ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నా రు.ఈ క్రమంలో రాత్రి చంద్రగిరి మండలం,తొండవాడ గ్రామపంచాయతీలో రెండు వేర్వేరు ఆలయాల్లో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడటమే కాకుండా,ఓ ప్రముఖ వైద్యుని ఇంటి ఆవరణలో ఉన్న మూడు కార్ల అద్దాల ను ధ్వంసం చేసిన ఘటన చోటు చేసుకుంది.చంద్రగిరి పోలీసుల కథనం ప్రకారం తొండవాడకు సమీపంలో ఉన్న శ్రీముత్యాలమ్మ ఆలయంలో, ముక్కో టికి సమీపంలో ఉన్న శ్రీషిరిడి సాయి బాబా ఆలయంలో తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్ప డ్డారు.శ్రీముత్యాలమ్మ ఆలయంలోని ప్రధాన ద్వారంకు వేసిన తాళాలను పగులగొట్టి సుమారు 1.5 లక్షల నగదుతో పాటు,బీరువాల్లో ఉంచిన అమ్మవారి విలువైన వెండి ఆభర ణాలను దొంగలించినట్లుగా చంద్రగిరి పోలీసులు తెలిపారు.అదేవిధంగా శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలోని సీసీ కెమెరాలను పక్కకు తోసి లోనికి ప్రవేశించినట్లుగా చంద్రగిరి పోలీసులు గుర్తించారు.అనంతరం తొండవాడలో ని ఓ ప్రముఖ వైద్యుడి ఇంటి ఆవరణ లో ఉన్న మూడు కార్ల అద్దాలను ధ్వం సం చేసి చోరికి ప్రయత్నం చేశారు.కారు లో విలువైన వస్తువులు,నగదు లేకపో వడంతో వెళ్లిపోయినట్లు పోలీసులు తెలిపారు. సమాచారం అందుకున్న చంద్రగిరి సిఐ.బివి.శ్రీనివాసులు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.క్లూస్ టీం అధికారులు రంగంలోకి దిగి వేలిముద్రలను సేక రించే పనిలో నిమగ్నమయ్యారు

## పెనుగొండలో వికలాంగులకు వాహనాల పంపిణీ

ఏలూరుడిసెంబర్ 10, (న్యూస్ పల్స్)పశ్చిమ గోదావరి జిల్లా పెనుగొండ ఎంపిడివో కార్యాలయం వద్ద ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వికలాంగులకు ట్రై మోటార్ సైకిళ్ళు పంపిణీ చేసారు రాష్ట్ర గృహ నిర్మాణ శాఖామంత్రి చెరుకువాడ రంగనాథరాజు. పెనుగొండ మండల స్థాయిలో సుమారు 8 మంది లబ్దిదారులకు ట్రై మోటార్ సైకిళ్ళు మంత్రి అందచేశారు .అనంతరం మంత్రి రంగనాథ రాజు మాట్లాడుతూ సాటి మనిషి కష్టం, సాటి మనిషి బాధ అర్థం చేసుకుని వారి కష్టంలో తోడున్నప్పుడే మానవ జన్మకు సార్థకత ఉంటుందని దివ్యాంగులను ఉద్దేశించి మంత్రి అన్నారు. ఈ మాట సీఎం జగన్ మోహన్ రెడ్డి గారికి తమకు ఎప్పుడూ చెప్తుంటారని గుర్తు చేసారు. పేదరికంలో ఉండే పేదలు కానీ, ఇతర శారీరకమైన ఇబ్బందులు ఉండే దివ్యాంగులకు బాసటగా, ఆసరాగా నిలబడాలన్నదే వైసీపీ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని మంత్రి ఉద్ఘాటించారు.

# రెవెన్యూ అధికారులు సమస్యలు పరిష్కరించేంత వరకు దీక్ష విరమించుకునేది లేదు

ఎమ్మిగనూరు డిసెంబర్ 10, ( విభారె) పట్టణంలో 2003 2005 లో పట్టాలు పొందిన లబ్ధిదారులు బతకమ్మ ప్రకాశమ చిన్న నరసింహులు స్థలాలు చూపే వరకు దీక్ష కొనసాగిస్తానని రెవెన్యూ అధికారులను ఏఐవైఎఫ్ తాలూక ప్రధాన కార్యదర్శి రాజీవ్ సిపిఐ డి హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సామూహిక రిలే నిరాహార దీక్ష లో పాల్గొని మాట్లాడుతూ ఎమ్మిగనూరు లో గత ఐదు రోజుల నుండి కొనసాగుతున్న దీక్ష వైపు కనీసం చూడకుండా సమస్యకు పరిష్కారం చూపకుండా చూస్తూ కూర్చోవడం పైన అసంతృప్తి వ్యక్తం చేశారు ఎంఆర్ఓ గారు ఇకనైనా ప్రజల పైన తన మొండి వైఖరిని మానుకొని సమస్య పరిష్కరించాలి లేదంటే కలిసొచ్చే ప్రజా సంఘాలను కలుపుకొని భారీ ఎత్తున ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు తాసిల్దారు గారు ఆర్.డి.ఓ గారు అసలైన లబ్ధిదారులను మోసం చేశారని రాజకీయ నాయకుల ప్రోద్బలంతో అర్హులకు స్థలాలు దక్కకుండా చాలా అన్యాయం చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా జిల్లా అధికారులు జోక్యం చేసుకొని అసలైన లబ్ధిదారులకు స్థలాలు చూపించి ప్రభుత్వమే పట్టాలు ఇప్పించాలని

నకిల పట్టాదార్ రద్దు చేయాలని

జగజ్జీవన్ రావు కాలనీలో సమగ్ర విచారణ సమగ్ర సర్వే చేయించి దళిత బీదలకు న్యాయం చేయాలని లేకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీ భాగ్యలక్ష్మి సిపిఐ తాలూకా సహాయ కార్యదర్శులు సోమేశ్వర్ రెడ్డి మద్దిలేటి నాయుడు మునిస్వామి విరుపాక్షి నాయుడు చార్లెస్ తదితరులు పాల్గొన్నారు

# హిజ్రాలకు ప్రభుత్వ లేదా ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు కల్పించాలి

నెల్లూరు డిసెంబర్ 10, ( విభారె) జిల్లాలోని హిజ్రాలకు ప్రభుత్వ ఉద్యోగం లేదా అవుట్ సోర్సింగ్ ఉద్యోగావకాశాలు కల్పించి సమాజంలో గౌరవ మర్యాదలు దక్కేలా ప్రభుత్వం సహకారం అందించాలని నెల్లూరు జిల్లా హిజ్రాల సంఘం నాయకురాళ్ళు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ భవన్లో శుక్రవారం 63వ ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ ఆత్మీయ సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నెల్లూరు నగర మేయర్ పోట్లూరి స్రవంతి విజయవర్ధన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హిజ్రాలు తమ గోడును, ఆర్థిక స్థితిగతులను ఆమెకు విన్నవించుకున్నారు. అందులో భాగంగానే తమ తమ జీవన వృద్ధికై చేయి చాచి సహాయం ఆశిస్తున్న సమయంలో హేళనకు అమర్యాద కు గురవుతున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం పింఛను రూపములో అందజేస్తున్న 3 వేల రూపాయల ఆర్థిక సహకారం తమ కుటుంబాలను నడుపు నందుకు ఏ విధంగానూ సరిపోవడం లేదని తెలిపారు. ప్రభుత్వం స్పందించి హిజ్రాలకు 3 వేల నుండి 6వేల పింఛను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అర్హత కలిగిన హిజ్రాల అందరికీ సొంత ఇంటి స్థలాలు, అంత్యోదయ రేషన్ కార్డులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. హిజ్రాల విజ్ఞప్తికి స్పందించిన నగర మేయర్ స్రవంతి మాట్లాడుతూ ప్రభుత్వం దృష్టికి హిజ్రాల ఆర్థిక స్థితిగతులను, ప్రస్తుత సమాజంలో ఎదుర్కొంటున్న ఇబ్బందికర పరిస్థితులను తీసుకెళ్లి తన వంతు బాధ్యతగా చేయూత అందిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కావ్య ,వైష్ణవి, రవిత్రిణి ,లతా ,దేవి ,శిల్పా ,హైమా, మయూరి ,సల్మా తదితర హిజ్రాలు పాల్గొన్నారు. సమాజంలో గౌరవ మర్యాదలు

## నెల్లూరు జిల్లా హిజ్రాల సంఘ నాయకుల విజ్ఞప్తి

దక్కాలంటే హిజ్రాలకు ప్రభుత్వ అవుట్సోర్సింగ్ ఉద్యోగ అవకాశాలను కల్పించాలని హిజ్రాల సంఘ నాయకుల ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రేమ పేరుతో హిజ్రాలను లొంగదీసుకుని, దాంపత్య జీవితం అలవాటు చేసి ,తద్వారా మోసం చేసి ఆత్మహత్యలకు ప్రేరేపిస్తున్న వారిపై దిశ ,నిర్భయ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

హిజ్రాలకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలు, అంత్యోదయ రేషన్ కార్డులు మంజూరు చేయాలని వారికి విజ్ఞప్తి చేశారు. అంబేద్కర్ భవన్లో జరిగిన 63 వ ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ ఆత్మీయ సదస్సులో కావ్య, వైష్ణవి, రవిత్రిణి, సల్మా, మయూరి ,హైమావతి ,శిల్ప, దేవి ,లత తదితరులు పాల్గొన్నారు.సమాజంలో గౌరవ మర్యాదలు దక్కాలంటే హిజ్రాలకు ప్రభుత్వ అవుట్సోర్సింగ్ ఉద్యోగ అవకాశాలను కల్పించాలని హిజ్రాల సంఘ నాయకుల ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రేమ పేరుతో హిజ్రాలను లొంగదీసుకుని, దాంపత్య జీవితం అలవాటు చేసి ,తద్వారా మోసం చేసి ఆత్మహత్యలకు ప్రేరేపిస్తున్న వారిపై దిశ ,నిర్భయ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. హిజ్రాలకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలు, అంత్యోదయ రేషన్ కార్డులు మంజూరు చేయాలని వారికి విజ్ఞప్తి చేశారు. అంబేద్కర్ భవన్లో జరిగిన 63 వ ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ ఆత్మీయ సదస్సులో కావ్య, వైష్ణవి, రవిత్రిణి, సల్మా, మయూరి ,హైమావతి ,శిల్ప, దేవి ,లత తదితరులు పాల్గొన్నారు.

# మీరు కాఫీ ప్రియులా? కాఫీ తాగుతూ ఈ పనులు చేస్తే ఆయుష్షు తగ్గిపోతుందని మీకు తెలుసా?



చాలా మంది ఉదయం నిద్రలేచి ఒక కప్పు కాఫీ తాగితేనే మంచం మీద నుంచి లేవగలరు. ఆ స్థాయిలో కాఫీ వారికి అత్యంత ఇష్టమైన పానీయం అవుతుంది. కాఫీ తాగడం గురించి వివిధ వైరుధ్యాలు ఉన్నాయి. సైన్స్ ప్రకారం, కాఫీ తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. అదే సమయంలో, ఇది మన శరీరంపై ప్రతికూల ప్రభావాలను కలిగించే సామర్థ్యాన్ని కలిగి ఉందని తిరస్కరించడం లేదు.మానసిక స్థితి, ఏకాగ్రత మరియు మెదడు పనితీరును పెంచడానికి కాఫీ సహాయపడుతుంది. కాఫీలో యాంటీ ఆక్సిడెంట్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు కూడా ఉ న్నాయి. తద్వారా వివిధ దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అయితే ఈ ఆరోగ్య ప్రయోజనాలన్నీ మీరు త్రాగే కాఫీని సరిగ్గా తయారు చేయడం ద్వారా మాత్రమే పొందవచ్చు.నాకు ఇష్టమైన కాఫీని తయారు చేయడంలో మీరు మెరుగ్గా ఉండవచ్చు. కానీ మీరు కాఫీ తాగడంలో జాగ్రత్తలు తీసుకోకపోతే, అది చెడు ప్రభావాలను కలిగిస్తుంది. కాఫీ తాగడంలో మీరు చేసే కొన్ని తప్పులను ఇప్పుడు చూద్దాం.మెదడుకు ఎంత కాఫీ మంచిది?కాఫీలో కెఫీన్ ఉంటుంది. ఇది అడెనోసిన్ గ్రాహకాలతో సంకర్షణ చెందడం వలన ఇది కేంద్ర నాడీ వ్యవస్థను ప్రభావితం చేస్తుంది. కెఫీన్ ఈ నరాల గ్రాహకాలతో బంధించినప్పుడు, అది కేంద్ర నాడీ వ్యవస్థను ప్రేరేపిస్తుంది మరియు దానిని మేల్కొని ఉంచుతుంది. అందుకే కాఫీ తాగితే కాస్త యాక్టివ్ గా ఉన్న ఫీలింగ్ కలుగుతుంది. కెఫీన్ స్వల్పకాలంలో మెదడు కార్యకలాపాలను పెంచుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇది మానసిక స్థితి, దృష్టి, అభ్యాస సామర్థ్యం మరియు ఇతర మానసిక విధులను కూడా మెరుగుపరుస్తుంది. కానీ కాఫీ ప్రియులు చేసే కొన్ని తప్పుల వల్ల ఈ ప్రయోజనాలు తగ్గుతాయి. ఆ తప్పులు ఏమిటో ఇప్పుడు చూద్దాం.రాత్రి పడుకునే ముందు 5 ఎండు ద్రాక్షలు తింటే ఎన్ని లాభాలో తెలుసా?రాత్రి పడుకునే ముందు 5 ఎండు ద్రాక్షలు తింటే ఎన్ని లాభాలో తెలుసా?చాలా కాఫీకాఫీ తాగడం ఆరోగ్యానికి మంచిదే అయినా, రోజుకు 2 కప్పుల కంటే ఎక్కువ కాఫీ తాగకూడదు. రోజుకు 2 కప్పుల కాఫీలో 500 మి.లీ కెఫిన్ ఎటువంటి దుష్ప్రభావాలకు కారణం కాదు. అయితే ఈ మోతాదు దాటితే మాత్రమే సమస్యలు తలెత్తుతాయి.మీ బిడ్డ డీహైడ్రేషన్తో బాధపడుతుందా? ఇలా చేస్తే సరిపోతుంది..మీ బిడ్డ డీహైడ్రేషన్తో బాధపడుతుందా? ఇలా చేస్తే సరిపోతుంది..మితిమీరిన కాఫీతో సమస్యలు ఎదురవుతాయిఒక వ్యక్తి ఎక్కువగా కాఫీ తాగినప్పుడు, అది కడుపు నొప్పి, మూర్ఛలు, రక్తంలో యాసిడ్ స్థాయిలు పెరగడం, వేగవంతమైన లేదా సక్రమంగా లేని హృదయ స్పందన మరియు గుండెకు రక్త ప్రసరణ సరిగా జరగదు. ఈ కారకాలు కాలక్రమేణా జీవితాన్ని తగ్గిస్తాయి. అదనంగా, ఇది మిమ్మల్ని అధికంగా, నిద్రలేమి మరియు ఎల్లప్పుడూ అలసిపోయినట్లు అనిపించవచ్చు.బీపీ, గుండె జబ్బులు ఉన్నవారు ముల్లంగి ఎక్కువగా తినాలంట !బీపీ, గుండె జబ్బులు ఉన్నవారు ముల్లంగి ఎక్కువగా తినాలంట !ఎక్కువ చక్కెర కలుపుకోవడంశుద్ధి చేసిన చక్కెరలో సాధారణ కేలరీలు మరియు సున్నా పోషకాలు మాత్రమే ఉంటాయి. మీరు కాఫీకి బానిసగా మారి, ఎక్కువ చక్కెర తాగితే, అది మీ శారీరక ఆరోగ్యాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది. సాధారణంగా, అధిక చక్కెర తీసుకోవడం శక్తి వైఫల్యానికి దారితీస్తుంది మరియు ఊబకాయం మరియు మధుమేహం ప్రమాదాన్ని పెంచుతుంది. కాబట్టి చక్కెర జోడించిన మొత్తంలో త్రాగడానికి ప్రయత్నించండి. మీరు తీపి రుచి కోసం దాల్చిన చెక్క పొడిని కూడా జోడించవచ్చు.మధ్యాహ్నం 2 గంటలకు పైగా కాఫీ తాగడం.ప్రపంచంలో అత్యంత ప్రజాదరణ పొందిన పానీయాలలో కాఫీ ఒకటి. మనకు అలసటగా లేదా నీరసంగా అనిపించినప్పుడల్లా శరీరానికి శక్తిని ఇవ్వడానికి ఒక కప్పు కాఫీ తాగుతాము. లంచ్ తర్వాత కాఫీ తాగితే నిద్రకు భంగం కలగడంతో పాటు రాత్రిపూట నిద్ర లేవకుండా చేస్తుంది. మీరు రాత్రిపూట తగినంత నిద్రపోకపోతే, అది మీ ఆరోగ్యంపై హానికరమైన ప్రభావాన్ని చూపుతుంది మరియు మీ మెదడు పనితీరును ప్రభావితం చేస్తుంది. కాబట్టి మీరు లంచ్ తర్వాత కాఫీ తాగాలని ప్లాన్ చేస్తే, కెఫిన్ లేని పానీయాలు తాగండి.


# ‘లక్ష్య’ కథ విన్నప్పుడు మొదట భయపడ్డాం..!

ప్రముఖ డిస్ట్రిబ్యూటర్స్ ఏషియన్ సినిమాస్ వారు శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్పీ బ్యానర్ స్థాపించి సినిమా నిర్మాణంలోకి దిగిన సంగతి తెలిసిందే. సునీల్ నారంగ్ సమర్పణలో నారాయణ దాస్ కె. నారంగ్ - పి. రామ్మోహన్ రావు సంయుక్తంగా సినిమాలను నిర్మిస్తున్నారు. తొలి ప్రయత్నంగా నాగచైతన్య - శేఖర్ కమ్ముల కాంబోలో చేసిన ‘లవ్ స్టోరీ’ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అయింది. ఇప్పుడు నిర్మాతలిద్దరూ మరో ప్రొడ్యూసర్ శరత్ మరార్ తో కలిసి నిర్మించిన చిత్రం “లక్ష్య”.యువ హీరో నాగశౌర్య - కేతిక శర్మ జంటగా సంతోష్ జాగర్లపూడి దర్శకత్వంలో “లక్ష్య”సినిమా తెరకెక్కింది. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై ఆసక్తిని కలిగించింది. రేపు శుక్రవారం (డిసెంబర్ 10) ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా నిర్మాతలు హైదరాబాద్ లో మీడియాతో ముచ్చటించారు. ఆ విశేషాలు...× మా బ్యానర్ లో వచ్చిన ‘లవ్ స్టోరి’ మాకు మంచి విజయాన్ని అందించింది. కమర్షియల్ గానూ పెద్ద సక్సెస్ అయింది. శేఖర్ కమ్ముల గారు మాకు ఒక మంచి సినిమా ఇచ్చారు. ఆ సమయంలో మాకు వచ్చిన మొత్తం చాలా ఎక్కువే. వారం వారం సినిమాలు మారుతుంటాయి. ఈ వారం “లక్ష్య” చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నాం.× ఆర్చరీ (విలువిద్య) నేపథ్యంలో ఇప్పటివరకు సినిమా రాలేదు. ఆ అంశమే అందరినీ ఆకట్టుకుంటుంది. మొదట ఈ కథ విన్నప్పుడు భయపడ్డాం. పూర్తి కథ విన్నాక చేయాలని నిర్ణయించాం. ఆటతోపాటు బలమైన భావోద్వేగాలు ఉన్న చిత్రమిది. రెండు తెలుగు రాష్ట్రాల్లో 250 థియేటర్లలోనూ.. ఓవర్సీస్ లో వంద థియేటర్లలో విడుదల చేస్తున్నాం.× ‘లక్ష్య’ సినిమా క్రీడా నేపథ్యంలో రావడమే ప్లస్ పాయింట్. నాగశౌర్య - కేతిక శర్మ చాలా బాగా నటించారు. పాటలు - బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అద్భుతంగా వచ్చింది. ఆల్రెడీ ‘లక్ష్యం’ అనే సినిమా వచ్చిందనే ఉద్దేశ్యంతో ‘లక్ష్య’ అనే టైటిల్ ను పెట్టాం.× ఆడియన్స్ థియేటర్లకి వస్తారా రారా అనే సందేహాలు ఉండేవి. ‘అఖండ’ తో ఆ భయాలన్నీ తొలగిపోయాయి.




రెండేళ్ల కిందటే ఈ సినిమా శాటిలైట్ - డిజిటల్ హక్కులు అమ్మేశాం. ఇప్పుడు థియేటర్ లో ప్రేక్షకులు చూడాలనేది మా కోరిక. సినిమాలు చిన్నవా పెద్దవా అనేది కాదు. కథ బాగుంటే ప్రేక్షకులు అన్నీ చూస్తారు.× సినిమాకి ఆన్ లైన్ టికెటింగ్ వ్యవస్థ మంచిదే. టికెట్ ధరలే ఇబ్బందికరంగా ఉన్నాయి. తెలంగాణలో బాగున్నా.. ఆంధ్రప్రదేశ్ లో సమస్యగా ఉంది. ఆ విషయంపై ప్రభుత్వంతో చర్చిస్తున్నాం. త్వరలోనే సానుకూలంగా స్పందిస్తారని నమ్ముతున్నాం. మన దగ్గరున్న థియేటర్లు దేశంలో ఎక్కడా లేవు. అత్యాధునిక హంగులతో నిర్మించాం. ప్రేక్షకులు అలాంటి థియేటర్లలోనే సినిమా చూడాలనుకుంటారు. కచ్చితంగా టికెట్ ధరలు పెంచాల్సిందే. ఆ ధరలు మరీ ఎక్కువ కాకూడదు.. తక్కువ కాకూడదనేదే మా అభిప్రాయం. ఆంధ్రప్రదేశ్ లో టికెట్ ధరలు మరీ తక్కువగా నిర్ణయించారు. అది నిర్మాతలకి కష్టంగా మారింది.× ప్రస్తుతం మా సంస్థలో అక్కినేని నాగార్జునతో ఓ సినిమా చేస్తున్నాం. దీనికి ముందుగా కాజల్ ను హీరోయిన్ గా అనుకున్నాం. కానీ ఇప్పుడు వేరే హీరోయిన్ ను చూస్తున్నాం. అలానే శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ధనుష్ హీరోగా ఓ సినిమా నిర్మిస్తున్నాం. శివ కార్తికేయన్ తో ఒక చిత్రం.. సుధీర్ బాబుతో ఓ ప్రాజెక్టు చేస్తున్నాం. ఇక సందీప్ కిషన్ - విజయ్ సేతుపతి - గౌతమ్ మీనన్ కాంబోలో ఓ సినిమా చేస్తున్నాం.

# అగ్గి పిడుగు అల్లూరి - గోండు బెబ్బులి భీమ్ ల గర్జన..!




యావత్ సినీ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న రోజు రానే వచ్చింది. దర్శకధీరుడు రాజమౌళి ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న బిగ్గెస్ట్ యాక్షన్ డ్రామా “ఆర్.ఆర్.ఆర్” (రౌద్రం రుధిరం రణం) ట్రైలర్ వచ్చేసింది. యంగ్ టైగర్ ఎన్టీఆర్ - మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కలసి నటించిన ఈ భారీ మల్టీస్టారర్ పై అంచనాలు ఏ స్థాయిలో ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన అవసరం లేదు. వాటికి ఏ మాత్రం తగ్గకుండా ట్రైలర్ కట్ చేశారు రాజమౌళి.'బాహుబలి' తో తెలుగు సినిమా ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తంగా చాటిచెప్పిన జక్కన్న.. మరో విజువల్ వండర్ ని తెర మీద ఆవిష్కరించారని “ఆర్.ఆర్.ఆర్”ట్రైలర్ చూస్తే అర్థం అవుతోంది. అల్లూరి సీతారామరాజు - కొమురం భీమ్ వంటి ఇద్దరు మహావీరుల నిజ జీవిత పాత్రల ఆధారంగా అద్భుతమైన ఫిక్షనల్ పీరియాడికల్ డ్రామాగా ఈ సినిమా రూపొందింది. రామరాజుగా రామ్ చరణ్.. భీమ్ గా తారక్ అదరగొట్టారని ట్రైలర్ చూసి చెప్పొచ్చు.జనవరి 7వ తేదీన జరగబోయే విధ్వంసం ఏ రేంజ్ లో ఉంటుందో.. లేటెస్టుగా విడుదలైన 3.07 నిమిషాలు ‘ఆర్.ఆర్.ఆర్’ ట్రైలర్ వెల్లడిస్తోంది. ఎన్టీఆర్ - రామ్ చరణ్ కలసి బాక్సాఫీస్ మీద దండయాత్ర చేయబోతున్నారని అర్థం అవుతోంది. మాస్టర్ స్టోరీ టెల్లర్ రాజమౌళి శైలి ఒళ్లు గగుర్పొడిచే యాక్షన్ ఘట్టాలు - రోమాలు నిక్కబొడుచుకునే ఎలివేషన్ సీన్స్ - కన్నీళ్లు తెప్పించే ఎమోషనల్ సన్నివేశాలు కలబోసిన ఈ ట్రైలర్ ప్రేక్షకులకు ఆద్యంత ఆకట్టుకుంటోంది“ఆర్.ఆర్.ఆర్”ట్రైలర్ లోకి వెళ్తే.. గోండు ప్రజల కాపరిగా.. పులితో ఫైట్ చేస్తున్న బెబ్బులి కొమురం భీమ్ గా ఎన్టీఆర్ ను చూపించడంతో ప్రారంభమవుతుంది. ఆ బెబ్బులి ని పట్టుకునే వేటగాడిగా.. బ్రిటీష్ వారి ఆధీనంలో పని చేసే పోలీస్ రామరాజుగా రామ్ చరణ్ ని పరిచయం చేసారు. ఒక గోండు గిరిజన బాలికను బ్రిటీష్ వారు బలవంతంగా తీసుకెళ్లిపోగా.. ఆ చిన్నారిని రక్షించడానికి భీమ్ వేషం మార్చి రామరాజుతో స్నేహం చేసినట్లు కనిపిస్తోంది.ఈ క్రమంలో రామరాజు - భీమ్ ల మధ్య ఏర్పడిన స్నేహాన్ని వైరాన్ని ఈ ట్రైలర్ లో చూపించారు. బ్రిటీష్ ప్రభుత్వానికి ఎదురు తిరిగినందుకు భీమ్ ను రామరాజు అరెస్ట్ చేయడం.. భీమ్ ను రామరాజు కొట్టడం.. సీత పాత్రలో నటించిన అలియా భట్ ను పోలీసులు కాలితో తన్నడం.. భీమ్ చేతిలో రామరాజు దెబ్బలు తినడం వంటి సన్నివేశాలు భావోద్వేగానికి గురి చేస్తున్నాయి. అయితే ఆ తర్వాత తారక్ - చరణ్ ఇద్దరూ కలిసి బ్రిటీష్ వారి మీద యుద్ధం చేసినట్లు అర్థం అవుతుంది.నిప్పుకు ప్రతీకగా అల్లూరి సీతారామరాజుగా రామ్ చరణ్.. నీటికి ప్రతీకగా కొమురం భీమ్ గా ఎన్టీఆర్ నటన చూడటానికి రెండు కళ్లు సరిపోవడం లేదనడంలో అతిశయోక్తి లేదు. ఇద్దరూ కలిసి చేసిన డ్యాన్స్ లు - ఫైట్స్ అభిమానులకు గూస్ బమ్స్ తెప్పిస్తాయడంలో సందేహం లేదు.

# ‘పుష్ప‘ వెనకున్న ఇంట్రెస్టింగ్ స్టోరీని బన్నీ చెప్పేశాడు

‘అల వైకుంఠపురములో‘ ఇండస్ట్రీ హిట్ కావడంతో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తన భవిష్యత్ సినిమాలపై తన పర్సెప్షన్ ని మార్చుకున్నారు. తను చేయబోయే సినిమా పాన్ ఇండియా స్థాయికి ఏమాత్రం తగ్గని స్థాయిలో వుండాలని ప్లాన్ చేసుకున్నారట. అందుకు తగ్గట్టుగానే ఇప్పుడు ‘పుష్ప‘ని చేస్తున్నారు.రష్మిక మందన్న హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రాన్ని సుకుమార్ తెరకెక్కించిన విషయం తెలిసిందే. ముందు ఒకే సినిమా అనుకుని ఆ తరువాత రెండు పార్టుగా మార్చిన ఈ సినిమా ఫస్ట్ పార్ట్ ‘పుష్ప : ది రైజ్‘ ఈ నెల 17న వరల్డ్ వైడ్గా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.ఇప్పటికే ఈ మూవీపై భారీ అంచనాలు నెలకొన్నాయి. సుకుమార్ - బన్నీల కాంబినేషన్ కావడం.. బన్నీ తొలిసారి ఊరమాస్ పాత్రలో గంధపు చక్కల స్మగ్లర్గా నటిస్తున్న సినిమా కావడం వంటి కారణాలతో ఈ సినిమాపై సహజంగానే అంచనాలు ఏర్పడ్డాయి.అంతే కాకుండా బన్నీ - సుక్కు - దేవి కాంబినేషన్ కావడం కూడా ఈ సినిమాపై అంచనాలు స్కై హైకి చేరేలా చేశాయి. అయితే ఈ సినిమా ఎలా పుట్టిందో తాజాగా ఢీ 13 డ్యాన్స్ రియాలిటీ షో సాక్షిగా చెప్పేశాడు.సుకుమార్ - నేను కలిసి సినిమా చేయాలని అనుకున్నప్పుడు సరైన కథతోనే రావాలని ముందే ఫిక్సయ్యాం. సుక్కు కూడా సరైన కథతోనే నీ దగ్గరికి వస్తానని.. నీతో మామూలు సినిమా మాత్రం చేయనని చెప్పాడని.. ఆ తరువాత కొన్నాళ్లకు సరైన కథతో నా ముందుకు వచ్చాడని సుక్కు తెచ్చిన కథ విన్న తరువాత ఇది నాకు సరైన కథ అనిపించిందని అందుకే ఈ సినిమా చేశామని అసలు విషయం బయటపెట్టాడు. అంతే కాకకుండా సుక్కుతో తనకు ఎమోషనల్ బాండింగ్ వుందని చెప్పుకొచ్చాడు.



# వన్డే వరల్డ్‌కప్ 2019.. అంబటిని జట్టులోకి తీసుకోవాల్సింది.. కానీ సెలక్టర్లే..



రవిశాస్త్రి... 2017లో టీమిండియా హెడ్ కోచ్గా పగ్గాలు చేపట్టాడు. ఆయన హయాంలో టీమిండియా చెప్పుకోదగ్గ స్థాయిలో రాణించింది. రవిశాస్త్రి హెడ్‌కోచ్‌గా ఉన్న సమయంలో 43 టెస్టులు ఆడిన భారత జట్టు 25 గెలవగా.. ఐదింటిని డ్రా చేసుకుంది. ఇక 76 వన్డేల్లో సాధించిన విజయాలు 51. పొట్టి ఫార్మాట్ విషయానికొస్తే... అరవై ఐదింట.. 43 విజయాలు. మొత్తంగా 184 మ్యాచ్‌లలో 119 గెలుపొందింది. విజయాల శాతమే ఎక్కువగా ఉ న్నా... ఐసీసీ ట్రోఫీ గెలవలేదన్న లోటు మాత్రం అలాగే ఉండిపోయింది. ముఖ్యంగా 2019లో వన్డే వరల్డ్‌కప్‌లో ఎన్నో అంచనాలతో బరిలోకి టీమిండియా కనీసం ఫైనల్‌కు కూడా చేరకపోవడం తీవ్రంగా నిరాశపరిచింది. అంతేగాక జట్టు సెలక్షన్ విషయంలో తీవ్ర స్థాయిలో విమర్శలు వెల్లువెత్తాయి. తెలుగు క్రికెటర్ అంబటి రాయుడును కాదని.. విజయ్ శంకర్‌ను ఎంపిక చేయడం విమర్శలకు తావిచ్చింది. ఇక టీ20 వరల్డ్‌కప్-2021 టోర్నీ ముగిసిన తర్వాత హెడ్‌కోచ్ పదవి నుంచి తప్పుకొన్న రవిశాస్త్రి తాజాగా ఈ విషయాల గురించి మాట్లాడారు.టైమ్స్ ఆఫ్ ఇండియాతో సంభాషించిన ఆయన... “2019 వరల్డ్‌కప్... జట్టు ఎంపిక విషయం గురించి నాకు పెద్దగా ఫిర్యాదులు లేవు. అయితే, ప్రపంచకప్ కోసం ముగ్గురు వికెట్ కీపర్లను సెలక్ట్ చేయడం సరికాదనిపించింది. నిజానికి అంబటి(అంబటి రాయుడు) లేదంటే శ్రేయస్ అయ్యర్ జట్టులోకి రావాల్సింది. ఎంఎస్ ధోని, రిషభ్ పంత్, దినేశ్ కార్తిక్.. వికెట్ కీపర్ బ్యాటర్లు ఇంతమంది ఎందుకు అనిపించింది.కానీ సెలక్టర్ల నిర్ణయంలో నేను ఎక్కువగా జోక్యం చేసుకోలేదు. సాధారణ చర్చల్లో భాగంగా... ఫీడ్‌బాక్ అడిగినపుడు మాత్రమే కొన్ని విషయాలు చెప్పేవాడిని” అని పేర్కొన్నాడు. కాగా 2019లో జరిగిన వన్డే వరల్డ్‌కప్ సమయంలో... అద్భుత ఫామ్‌లో ఉన్న అంబటి రాయుడి కాదని, విజయ్ శంకర్‌ను ఎంపిక చేసిన సంగతి తెలిసిందే. దీంతో విమర్శలు రాగా.... విజయ్ త్రీ డైమన్షనల్ ఆటగాడని అందుకే అతన్ని సెలెక్ట్ చేసినట్లు(బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్) అప్పటి సెలక్షన్ కమిటీ ఛైర్మన్ ఎమ్మెస్కే ప్రసాద్ చెప్పాడు. ఈ క్రమంలో మనస్తాపానికి గురైన రాయుడు అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించి.. ఆనక తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నాడు.

# మార్క్‌వుడ్ బీమర్.. బ్యాట్స్‌మన్ దవడ పగలింది

యాషెస్ సిరీస్‌లో? భాగంగా ఇంగ్లండ్, ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న మొదటి టెస్టు మ్యాచ్‌లో ఒక ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ 81వ ఓవర్లో ఇంగ్లండ్ బౌలర్ మార్క్‌వుడ్ వేసిన బీమర్ దెబ్బకు ట్రెవిస్ హెడ్ నొప్పితో విలవిల్లాలాడాడు. వుడ్ చేతి నుంచి జారిన బంతి బౌన్స్ అవకుండా నేరుగా హెడ్ భుజం ఎత్తులో వచ్చింది. దీనిని డిఫెన్స్ చేసే క్రమంలో హెడ్ బ్యాట్ అడ్డుపెట్టినప్పటికి.. 136 కిమీవేగంతో వచ్చిన బంతి గోవ్స్, బ్యాట్‌ను తాకుతూ దవడ కింద బాగాన్ని అదిమింది. దీంతో హెడ్ ఉన్నచోటనే క్రీజులో కిందపడి కాసేపు నొప్పితో బాధపడ్డాడు.ఇక ఇంగ్లండ్ బౌలర్ మార్క్‌వుడ్ ట్రెవిస్ హెడ్‌ను క్షమాపణ కోరగా.. ఫిజియో వచ్చి అతన్ని పరీక్షించాడు. ఈ క్రమంలో డగౌట్‌లో కూర్చున్న ఆసీస్ ఆటగాళు కాస్త ఆందోళనకు గురవ్వడం వీడియోలో కనిపించింది. ఇక ఈ మ్యాచ్‌లో ట్రెవిస్ హెడ్ భారీ సెంచరీతో(152 పరుగులు) ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో 425 పరుగుల భారీ స్కోరు చేసింది. తద్వారా తొలి ఇన్నింగ్స్‌లో ఆసీస్ 278 పరుగుల ఆధిక్యం సాధించింది.ఇక శతకంతో మెరిసిన ట్రెవిస్ హెడ్ గబ్బా మైదానంలో అత్యంత వేగంగా సెంచరీ అందుకున్న ఆటగాడిగా నిలిచాడు. ఇంతకముందు 2015లో జో బర్న్స్ పేరిట ఈ రికార్డు ఉంది. ఇక ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం నిలబడింది. ప్రస్తుతం 65 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 208 పరుగులు చేసింది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190